ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 24, ఫిబ్రవరి 2023 16 పేజీలు



8లో...

## పదిలో ప్రతీ విద్యార్థీ ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం

- జిల్లాలో పరీక్ష రాయనున్న 12,490 మంది విద్యార్థులు
- టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



2 లో..

# ఊరూరా.. వైద్యం

**ఖమ్మం వైద్య విభాగం, ప్రభాతవార్త :** పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలు, వ్యాపిస్తున్న రోగాలను గుర్తించిన ప్రభుత్వం గ్రామ ప్రాంత ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఇప్పటికే కొన్ని గ్రామాలలో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం ప్రారంభించారు. గ్రామ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరువ చేసేందుకు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పల్లె దవాఖానాలుగా



మార్చింది. పక్కా భవనాలు కూడా నిర్మించేందుకు ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది. ఒక్కొక్క పక్కా భవనానికి రూ.20 లక్షలు మంజూరు చేయాలని నిర్ణయించి కొన్ని పల్లె దవాఖానాలకు పక్కా భవ నాలు నిర్మించేందుకు నిధులు కూడా మంజూరు చేసింది. ఒక్కొక్క దవాఖానాకు 250 గజాల స్థలాన్ని కేటాయించారు. పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల సహకారంతో స్థలాలను ఎంపిక చేసి వైద్య ఆరో గ్య శాఖకు అప్పగించారు. దీంతో దవాఖానాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

> గ్రామీణ ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు
>
> పల్లె దవాఖానాల ఏర్పాటుకు చర్యలు
>
> పక్కా భవనాల నిర్మాణానికి నిధుల కేటాయింపు



2లో...

# పాత ఫైళ్ల విధానానికి స్వస్తి

## ఇక ప్రతి ఫైల్ ఈ-ఆఫీస్ ద్వారానే జరగాలి

### కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, ప్రభాతవార్త

కార్యాలయ ఫైళ్ల నిర్వహణ ఈ - ఆఫీస్ ద్వారా చేపట్టాలని, కాగిత రహిత ఫైళ్ళతో భద్రతనే కాక, రికార్డు మార్పు చేయడానికి ఆస్కారం ఉండదని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఫైళ్ల నిర్వహణ, పాత రికార్డులపై చర్యలు, ఈ-ఆఫీస్, పాత కార్యాలయాల ఖాళీ, కార్యాలయాల సముదాయ నిర్వహణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని శాఖల వారు కలెక్టరేట్‌కి సమర్పించే ఫైళ్లు ఈ - ఆఫీస్ ద్వారా, మిగతా ఫైళ్లు మ్యానువల్‌గా నిర్వహిస్తున్నారని, ఇలా కాక అన్ని ఫైళ్లు ఈ - ఆఫీస్ ద్వారానే చేపట్టాలని ఆయన



2లో...

# హవ్వా... ఎంత దారుణం..!

- కబ్జాకు గురైన విలువైన ప్రభుత్వ స్థలం
- అంగన్‌వాడీ కేంద్రం కోసం కేటాయిస్తే పరులపాలు
- ధరణి వెబ్‌సైట్ ద్వారా ఇంటి నంబర్ పొందిన ప్రబుద్ధుడు
- మండల అధికారులు ఏం చేస్తున్నారు.?
- జిల్లాలో రోజురోజుకు పెరుగుతోన్న భూకబ్జాలు

లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త:

"ఎక్కడైనా... ఎప్పుడైనా... ఎవరి ఇంట్లో అయినా ఎక్కువ మొత్తంలో చోరీ జరిగినా... అనుమానా స్పదస్థితిలో హత్యలు జరిగినా వెంటనే పోలీసులు తమ జాగిలాలను తీసుకెళ్లి క్లూస్ టీమ్ ద్వారా పూర్తి దర్యాప్తు



2లో...

# ఆటో, లారీ ఢీ

## ఒకరు మృతి, పలువురికి గాయాలు



16లో...

# ఆత్మగౌరవాన్ని రూ.5వేలకు కొనలేరు

పినపాక నియోజకవర్గం చైతన్య కలిగింది

ఎవరిని ఓడించాలో ఎవరిని గెలిపించాలో ఓటర్లకు బాగా తెలుసు

ఎక్కడా గెలవని రేవంత్‌రెడ్డి మణుగూరులో సవాళ్లు విసరడం విడ్డూరం

ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

## ఊరూరా.. వైద్యం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే నూరేళ్ళ జీవించగలుగుతారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. నేటికీ ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యాన్ని కోరుకుంటూ పది కాలాల పాటు జీవించాలనుకుంటారు. ప్రభుత్వాలు కూడా ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వైద్య ఆరోగ్య రంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతుంది. ప్రజలంతా ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే దేశం కూడా సంపూర్ణమైన ఆరోగ్య దేశంగా గుర్తించబడుతుంది. ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమితమైన వైద్య ఆరోగ్య సేవలు నేడు గ్రామాలకు సైతం విస్తరించాయి. ఎలాంటి జబ్బులు వచ్చినా గ్రామాల నుండి వైద్యం నిమిత్తం పట్టణాలు, నగరాలకు వెళ్లి నానా ఇబ్బందులు పడ్డారు. ఆర్థికంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారు. రోజు రోజుకు జనాభా పెరుగుతుంది. అందుకు అనుగుణంగా అవసరాలు కూడా పెరుగుతున్నాయి. కొత్త కొత్త జబ్బులు వస్తున్నాయి. ప్రజల ఆహారపు అలవాట్లు కూడా మారుతుండడంతో జనం వివిధ జబ్బులకు గురవుతున్నారు. వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రుల పాలవుతున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వైద్య సేవలు అందుబాటులో లేక ఎంతో మంది నరకయాతన అనుభవించారు. ఈ నేపథ్యంలో పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలు, వ్యాపిస్తున్న రోగాలను గుర్తించిన ప్రభుత్వం గ్రామ ప్రాంత ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఇప్పటికే కొన్ని గ్రామాలలో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం ప్రారంభించారు. ప్రతి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పిహెచ్‌సిలు) ఉన్నాయి. అంతే కాకుండా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు కూడా ఉన్నాయి. గ్రామ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరువ చేసేందుకు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పల్లె దవాఖానాలుగా మార్చింది. పక్కా భవనాలు కూడా నిర్మించేందుకు ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది. ఒక్కొక్క పక్కా భవనానికి రూ.20 లక్షలు మంజూరు చేయాలని నిర్ణయించి కొన్ని పల్లె దవాఖానాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు నిధులు కూడా మంజూరు చేసింది. ఒక్కొక్క దవాఖానాకు 250 గజాల స్థలాన్ని కేటాయించారు. పంచాయితీరాజ్, రెవిన్యూ శాఖల సహకారంతో స్థలాలను ఎంపిక చేసి వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించారు. దీంతో దవాఖానాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే నమూనాతో ఆధునిక హంగులతో నూతన సాంకేతికతతో భవనాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి సదరు శాఖలో వినూత్న కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టారు. గ్రామీణ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలనే ఉద్దేశ్యంతో పల్లె దవాఖానాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వీటిల్లో ఎంఎల్‌హెచ్‌పి వైద్యులు, స్టాఫ్ నర్సులను నియమించారు. దవాఖానాలకు స్వంత భవనాల నిర్మాణ పనుల బాధ్యత పంచాయితీరాజ్ శాఖకు అప్పగించింది. కొన్ని భవనాలు పూర్తి కాగా మరికొన్ని భవనాలు నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయి. ఒక హాల్, రెండు గదులు, స్టోర్ రూమ్స్, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పిస్తూ భవనాలను నిర్మిస్తున్నారు. రాష్ట్రంలో బస్తీ దవాఖానాలు విజయవంతం కావడంతో పల్లె దవాఖానాలను కూడా ప్రారంభించారు. ఆరోగ్య తెలంగాణ దిశగా రాష్ట్రం అడుగులు వేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసి ప్రాథమిక స్థాయిలోనే వ్యాధి నిర్ధారణ చేసి చికిత్సలు అందించేందుకు ప్రభుత్వం పల్లె దవాఖానాల ప్రారంభానికి ముందుకు వచ్చింది. డాక్టర్లు, సిబ్బంది నియామకం కూడా ప్రభుత్వం చేపడుతుంది. దీంతో నాణ్యమైన సేవలు గ్రామీణ ప్రజలకు అందనున్నాయి. పల్లె దవాఖానాల్లో అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షల శాంపిల్స్ సేకరించి వాటిని దయాగ్నస్టిక్స్‌కు పంపుతారు. వ్యాధి నిర్ధారణ ఫలితాలను బట్టి డాక్టర్లు అవసరమైన చికిత్సలు అందిస్తారు. వ్యాధి తీవ్రతను బట్టి అవసరమనుకుంటే కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులకు రిఫర్ చేస్తారు. ఇక నుండి ప్రజలు వైద్య సేవల నిమిత్తం పట్టణాలకు వెళ్లకుండా పల్లె దవాఖానాలకు వెళ్లి చికిత్సలు చేయించుకునే అవకాశం కలిగింది. ఏది ఏమైనప్పటికీ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇది ఒక మంచి అవకాశంగా పేర్కొనవచ్చు.



## ఆటో లారీ ఢీ

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త :

ఆటోను లారీ ఢీ కొట్టిన సంఘటన గురువారం మండల పరిధిలో కొండాపురం క్రాస్ రోడ్డు వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లగూడెంలో దశదిన కార్యక్రమానికి క్యాటరింగ్‌కు వచ్చి తిరిగి వెలుతుండగా కొండపురం క్రాస్ రోడ్డు వద్ద వేగంగా వస్తున్న లారీ ఆటోను ఢీ కొట్టింది. దీంతో ఆటోలు ప్రయాణిస్తున్న ఒకరు మృతి చెందగా మరి కొంత మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను 108లో చికిత్స నిమిత్తం ప్రధాన ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు వారు తెలిపారు.



## పాత ఫైళ్ల విధానానికి స్వస్తి

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. పాత ఫైళ్ళ నిర్వహణ విశయంలో ఫైళ్లను విషయాన్ని బట్టి ఎల్డిస్, డిడిస్, ఆర్డిస్‌గా విభజించి సమయానుసారం భద్రత, ఖండనకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. స్వంత భవనాలు కలిగిన కార్యాలయాలు, ఐడిఒసికి తరలిన నేపథ్యంలో వారి పాత భవనాలు, ఇతర కార్యాలయాలకు కేటాయింపు చేసినందున ఆయా కార్యాలయాలు వెంటనే ఖాళీ చేసి అప్పగించాలని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు కలెక్టర్ కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బందితో సమావేశమై విభాగాల వారిగా రన్నింగ్ ఫైళ్లు, రికార్డు రూంలో భద్రపరిచిన ఫైళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇజల్లాల విభజనకు పూర్వం ఉన్న ఫైళ్లు, జిల్లాల విభజన జరిగినందున ఏ జిల్లాకు సంబంధించిన ఫైళ్లను ఆయా జిల్లాలకు పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. మంచి భవనం, కంప్యూటర్లు, సదుపాయాలు కల్పించినందున విధులు మెరుగ్గా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. అధికారులు, సిబ్బంది సమయపాలన చేయాలని, కార్యాలయానికి వచ్చిన తర్వాత మధ్యాహ్న భోజనం, ఇతరత్రా అన్ని కార్యాలయం విడిచి వెళ్లుట చేయరాదని అన్నారు. ఈ విషయమై సిబ్బందికి సూచనలు చేయాలని, అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శిరీష, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ వివిధ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హవ్వా... ఎంత దారుణం...!!

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తారు. అక్కడ వాసనను పసిగట్టి పోలీస్ కుక్కలు వెంటనే చోరీ చేసింది... లేదా హత్య చేసింది ఎవరో వారిని పట్టుకుంటాయి..." ఇదంతా అందరికీ తెలిసిన విషయమే... అయితే ఇదే కోవకు చెందింది ప్రభుత్వ భూముల కబ్జా వ్యవహారం. ఎందుకంటే ప్రభుత్వ స్థలం ఎక్కడ ఖాళీగా ఉంటుందో కబ్జాలు చేసే వారికి ఇట్టే తెలిసిపోతోంది. అసలు సెంటు భూమి ఖాళీగా ఉన్నా సరే దాన్ని మొత్తం కబ్జా చేసుకొని అధికారుల నుంచి అది వారి సొంత భూమి అన్నట్లు ఆధారాలు తయారు చేయించుకొని దర్జాగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. కుక్కలు ఎలా వాసన చూసి నేరస్తులను పట్టుకుంటాయో అలానే కబ్జాదారులు కూడా ప్రభుత్వ భూమి అని పసిగట్టి మెల్లమెల్లగా దాన్ని వారు సొంతం చేసుకొని రాజకీయ నాయకుల అండదండలతో అధికారుల డబ్బులు ఆశగా చూపించి వారి ద్వారానే సంతకాలన్నీ చేయించుకొని పక్కా ఆధారాలతో విక్రయిస్తున్న వైనం ప్రస్తుతం జిల్లాలో ఎక్కువగానే జరుగుతోంది. మొన్న పాల్వంచలో... నిన్న కొత్తగూడెంలో... నేడు లక్ష్మీదేవిపల్లిలో ఇలా ఊరి పేరే మారుతోంది కానీ ప్లేస్ మాత్రం మొత్తం ప్రభుత్వ స్థలాలే కావడం గమనార్హం. ఎక్కువ మొత్తంలో ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతుంటే అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులే చూసీ చూడనట్లుగా వ్యవహరించడం వల్లనే కబ్జాదారులు రెచ్చిపోతున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఎంతో విలువైన ప్రభుత్వ స్థలం దర్జాగా కబ్జాకు గురవుతోంది. రాజకీయ నాయకుల అండదండలు... డబ్బులు పెట్టి కొనుగోలు చేసిన స్థలానికి రాని ఇంటి నంబర్లు ప్రభుత్వ స్థలానికి మాత్రం వెంటనే వచ్చేస్తున్నాయి... అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించిన ఈ స్థలం ఇంకా కబ్జాలోనే ఉంది. అయినా అధికారులు ఏం చేయడం లేదంటూ ప్రజలు అధికారుల తీరును ఎండగడుతున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పక్కనే ఉన్న విలువైన స్థలాన్ని గతంలో అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించారు. అయితే ఓ వ్యక్తి రాజకీయ నాయకుల అండదండలతో ఆ స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేసేందుకు ముందు ఓ షెడ్డును ఏర్పాటు చేశారు.

### - కబ్జాకు గురైన విలువైన ప్రభుత్వ స్థలం

మండలంలోని శ్రీనగర్ పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పక్కనే ఓ విలువైన స్థలం 250 గజాలకు పైగా ఉంటుంది. ఇక్కడ భూమి విలువ గజం రూ.15 వేల నుంచి రూ.18 వేల వరకు ఉంటుంది. సుమారు 250 నుంచి 300 గజాల లోపు ఉన్న ఈ విలువైన స్థలాన్ని స్థానికంగా నివాసం ఉంటున్న ఓ వ్యక్తి కబ్జా చేసి రేకుల షెడ్డును ఏర్పాటు చేశారు. అయితే ఈ స్థలం స్కూల్ పక్కనే ఉండటంతో పాటు స్కూల్‌కి కానీ అంగన్‌వాడీ కేంద్రానికి కానీ ఈ స్థలం ఉపయోగపడుతుందని అంగన్‌వాడీ కేంద్రం నిర్మించడానికి కేటాయించారు. సదరు వ్యక్తి స్థలాన్ని దర్జాగా కబ్జా చేసి రేకుల షెడ్డు ఏరానపటు చేశారు. ఇటీవల ఈ షెడ్డుకు సైతం ఇంటి నంబర్ కూడా పంచాయతీ వారు కేటాయించడం విశేషం. ధరణి పోర్టల్‌లో ఇంటి నంబర్‌ని అప్లై చేసి ఈ షెడునడపై ఇంటి నంబర్‌ను తీసుకున్నట్లు సమాచారం. డబ్బు పెట్టి ఇంటి స్థలాన్ని కొనుగోలు చేసిన వారు ఇంటి నంబర్లు కావాలని పంచాయతీ అధికారుల చుట్టూ తిరుగుతున్న సందర్భాలు అనేకం ఉన్నప్పటికీ ఇకనకడ మాత్రం ప్రభుత్వ స్థలాన్ని ఏకంగా ఇంటి నంబర్లు ఇవ్వారంటే కబ్జా చేసిన వ్యక్తి అధికారులకు ఎంత మొత్తంలో డబ్బు మూట చెప్పిఉంటాడోనని మనకు అర్థమవుతోంది. అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఉపయోగపడే ఈ స్థలాన్ని కబ్జా చేయడంతో స్థానికులు పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలుస్తుంది. కబ్జా నుంచి స్థలాన్ని కాపాడి ప్రభుత్వ పాఠశాలకు కానీ అంగన్‌వాడీ కేంద్రానికి కానీ ఈ స్థలాన్ని కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.

### - మండల అధికారులు ఏం చేస్తున్నారు..?

ప్రస్తుతం జరుగుతున్న భూ కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై విస్తు చెందిన ప్రజలు మండల అధికారులను వారు అడిగే ప్రశ్నలు వారి మాటల్లోనే... "సార్... మేం ఏం పాపం చేశామండి... అంటే మేం పేదోళ్లం... మాకు పలుకుబడి లేదనే కదా మీరు చిన్న పని కోసం వచ్చినా ఈ ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటున్నారు. అసలు ఇంటి నంబర్ ఇవ్వాలని ధరఖాస్తు చేసుకుంటే ఆధార్ కార్డు ఉందా, ఇల్లు ఎవరి పేరు మీద ఉంది, అసలు ఆ స్థలం మీదేనా... ఆధారాలు ఏంటి... అని సవాలక్ష ప్రశ్నలు వేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేసే మీరు ఇప్పుడు ఎలాంటి ఆధారాలు లేకుండానే డబ్బున్న వాళ్లకి ఎలా నంబర్లు ఇచ్చేస్తున్నారు... వారికే ఎందుకు సపోర్టు చేస్తున్నారు. వారి వద్ద నుంచి మీరు ఎంత తీసుకున్నారు... మీకు ప్రభుత్వం ఇచ్చే డబ్బులు సరిపోవడం లేదా ఇలా బల్ల కింద చేతులు పెట్టి మరి ముడుపులు తీసుకోవాలా. అయినా మీరు మీరు ఇక్కటే నండి... ఎవరైనా పేదవాడు ప్రభుత్వ స్థలంలో గుడిసె వేసుకుంటే వెంటనే వచ్చి పీకించేస్తారు... ఇంకోసారి ఇలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించే మీరు.. ఇప్పుడేమైంది సారు... ప్రభుత్వ స్థలాన్ని దర్జాగా కబ్జా చేసుకుంటున్నా ఎందుకు నోరు మెదపడం లేదు. జిల్లా కలెక్టర్ సార్... మీరైనా ఇలాంటి వారిపై చర్యలు తీసుకోండి. కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలానికి రక్షణ కల్పించండి. అంగన్‌వాడీ కేంద్రం కోసం కేటాయించిన స్థలంలో అంగన్‌వాడీ భవన నిర్మాణం జరిగేలా చూడండి" అంటూ ప్రజలు కోరుతున్నారు. మండల అధికారుల కనుసన్నల్లోనే కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

### - నిర్మాణ పనులను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

సుమారు తొమ్మిదేళ్ల కిందట ప్రస్తుతం లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆనుకొని ఉన్న అంగన్‌వాడీ భవనానికి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని గుట్టుచప్పుడు కాకుండా ఆక్రమించారు. ఈ వ్యవహారంపై ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ చాంద్‌పాషా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు గురువారం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిశీలించారు. నిర్మాణ పనులను నిలిపివేశారు. ఏజెన్సీ ఏరియాలో గిరిజనేతరుడికి అంగన్‌వాడీకి కేటాయించిన స్థలంలో ఇంటి నంబర్ కేటాయించిన గ్రామ పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఆర్ఐ నర్సింహారావు, వీఆర్ఏలు నాగమణి, జకరయ్యలు సంఘటనా స్థలానికి వెళ్లి ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రత్యేక కమిటీ

**కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

కామేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీరా రాందాస్ నాయక్ అధ్యక్షతన కామేపల్లి పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ సారధ్యంలో గురువారం సీసీ కేమెరాల ఏర్పాటు పై అవగాహన సదస్సు నిర్వహించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యత, ప్రయోజనాలపై ఎస్సై కిరణ్‌కుమార్ వివరించి స్థానికులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పక్షాల నేతలు, వ్యాపారులు తదితరులను చైతన్య పరిచారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. కమిటి సభ్యులుగా అంతోటి అచ్చయ్య, మహంకాళి రామ నర్స య్య, భూక్యా శ్రీను నాయక్, జల్లి రాములు, రాయల లక్ష్మయ్య, తాళ్లూరి జనార్ధన్, బయ్యావరం నరసింహారావు, ఎర్ర తిరుపతి రావు, షేక్ జాకీర్‌లతో కమిటీ ఏర్పాటు



చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ పెండ్ర అనిల్ కుమార్, గ్రామపెద్దలు భూక్యా లాలు, దుగ్గి కృష్ణ, మేదర శ్రీనివాస్, నాగుబండి హనుమంతరావు, రహీం, ఆర్ఎంపి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా రమణ



**కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా జాస్తిపల్లికి చెందిన రాయల రమణ గురువారం నియమితులయ్యారు. పార్టీ మండల అధ్యక్షులు జర్పుల రామారావు మండల ప్రధాన కార్యదర్శిగా రమణకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, భూక్య శ్రీను నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకటనారాయణ, మాజీ మండల అధ్యక్షులు పోలూరి రామచంద్రయ్య, జాస్తిపల్లి నాయకులు పాల్గొన్నారు. కాగా మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవిని పార్టీ నా మీద నమ్మకంతో అప్పచెప్పి నందుకు నూరుశాతం న్యాయం కృషి చేస్తానన్నారు. తమ నియామకంకు కృషి చేసిన జర్పుల రామారావుకి, శ్రీను నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకటనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో బిజెపిని అత్యంత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా గోపి

**కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



బిజెపి ఓబీసీ మోర్చా కామేపల్లి మండల అధ్యక్షులుగా జాస్తిపల్లికి చెందిన రాజబోయిన గోపిని మండల పార్టీ అధ్యక్షులు జర్పుల రామారావు, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వేముల వెంకటనారాయణ గురువారం నియమించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు. సంఘ అభివృద్ధికి, పార్టీ విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని గోపి స్పష్టం చేశారు.

## గిరిజన విద్యార్ధికి న్యాయం చేయాలి



**మహబూబాబాద్, నెహ్రూసెంటర్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:**

వరంగల్ కెఎంసి కళాశాలలో సీనియర్ వేదింపులు తాళలేక గిరిజన విద్యార్ధి అయిన దారావత్ ప్రీతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని దానికి బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా సేవాలాల్‌సేన అధ్యక్షుడు గుగులోతు నందులాల్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. సీనియర్ వైద్యవిద్యార్ధి సైఫ్ వేదింపులు భరించలేక ప్రీతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని వెంటనే అతన్ని బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే దశలవారిగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు చరణ్‌నాయక్, రాంబాబునాయక్, రవినాయక్, దిలీప్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## కొడుకును హతమార్చిన తండ్రి..!

### - అనంతరం తండ్రి ఆత్మహత్యాయత్నం





**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :**

కొడుకును హతమార్చి అనంతరం తండ్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామ పరిధిలోని గిద్దెబండ తండా సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తాటికొండ గ్రామానికిచెందిన మారపాక రాజయ్య అనే రైతుకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె, భార్యఉన్నారు. పెద్దకుమారుడు మారపాక భిక్షపతి వరంగల్‌లో ఉంటుండగా రెండవ కుమారుడు ప్రవీణ్ ఆర్మిలో పనిచేస్తూ సెలవులపై తాటికొండ గ్రామానికి వచ్చి బుధవారం హన్మకొండలోని మిత్రుని ఇంటికి వెళ్లాడు. చిన్నకుమారుడు నవీన్ వికలాం గుడు, అవివాహితుడు. చిన్నకుమారుడు నవీన్ (28) తనకు వివాహం చేయాలంటూ తల్లిదండ్రులను అసభ్యకరంగా దుర్భాషలాడుతూ 29 గుంటల భూమిని తన పేరుమీద రాయాలంటూ గత నాలుగు సంవత్స రాలుగా తల్లిదండ్రులను వేధిస్తున్నాడని తెలిపారు. విసిగిపోయిన తండ్రి రాజయ్య గురువారం తమ వ్యవసాయ క్షేత్రం వద్ద ఇదే మన భూమి అని నవీన్‌కు హద్దులు చూపించాడని తెలిపారు. నవీన్ పారతో పొలం పను లలో నిమగ్నమై ఉన్న క్రమంలో రాజయ్య గడ్డపారతో నవీన్ తలపై బలంగా కొట్టగా నవీన్ అక్కడికక్కడే రక్తపు మడుగులో పడిపోయాడని తెలిపారు.

**- తండ్రి రాజయ్య ఆత్మహత్యాయత్నం..:**

కొడుకు నవీన్ మృతిచెందాడని అనుకుని తండ్రి రాజయ్య స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపిస్తు పురుగుల మందుతాగి వస్తున్న రాజయ్యను గమనించిన పోలీసులు వెంటనే స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం 108ద్వారా ఎంజిఎంకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. తండ్రి రాజయ్య ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఏసీపీ రఘుచందర్, రఘునాథపల్లి సీఐ, స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ సంతోష్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని రక్తపు మడుగులో పడి ఉన్న నవీన్‌ను పోలీసులు తమ వాహనంలో మెరుగైన చికిత్స కోసం ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ నవీనన మృతిచెందాడు. రాజయ్య పెద్దకుమారుడు భిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజయ్యపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## దబ్బగుంటపల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం



**బచ్చన్నపేట, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :**

మండలంలోని దబ్బగుంటపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రధానోపాధ్యాయులు రత్నం మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి కష్టపడి చదువుకుని పాఠశాలకు ఉపాధ్యా యులకు, తమ తల్లిదండ్రులకు, గ్రామానికి, దేశానికి మంచిపేరు తీసుకరావాలన్నారు.

# నేరాలు-దారుణాలు

## 63 కిలోల గంజాయి పట్టివేత




**ఇల్లెందు, ప్రభాతవార్త :**

కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ ఎక్సైజ్ అధికారులు గురువారం పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఇల్లెందు కొత్తగూడెం ప్రధాన రహదారిలోని బొజ్జాయిగూడెం సమీపంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెల సమీపంలో తమకొచ్చిన సమాచారంతో వాహనాలను తనిఖీ చేయడంతో ఎపి16బీవై5505 స్కోడా కారులో 63 కిలోల బరువైన గంజాయి ప్యాకెట్లు లభించాయి. పట్టుకున్న గంజాయి విలువ రూ.20 లక్షలు ఉంటుందని అంచనా. ఒడిస్సా నుంచి కారులో గంజాయి తరలిస్తున్నారన్న సమాచారంతో ముందస్తుగా బొజ్జాయిగూడెం సమీపంలో మకాం వేసి పట్టుకున్నారు. మల్కన్‌గిరికి చెందిన బిక్రహీరా, చిరంజిత్‌గైనలను అదుపులోకి తీసుకొని స్కోడా కారుతో పాటు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ కె.తిరుపతి తెలిపారు. గంజాయి పట్టుకున్న వారిలో ఇల్లెందు ఎక్సైజ్ సీఐ వేమ రాజశేఖర్‌రావు, ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ జాన్ సామ్యుల్, ఎస్ఐ ముబ్సీర్ అహ్మద్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నట్లు వెల్లడించారు.


## వీధి కుక్కల దాడిలో రెండు కొండ ముచ్చులు మృతి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



మూటాపురం గ్రామం నందు గురువారం వీధి కుక్కల దాడిలో రెండు కొండముచ్చులు మృతి చెందాయి. వీధి కుక్కలు మనుషుల పైనే కాదు జంతువుల పైన కూడా దాడులకు పాల్పడుతున్నాయన్న సంఘటన దీంతో రుజువైంది. ఇటీవల కాలంలో గ్రామంలో వీధి కుక్కల స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజలు భయాంధోళనలు చెందుతున్నారు. రోడ్డు పై వెళ్ళే వాళ్ళను, వాహనాల పైన వెళ్ళే వారిని సైతం వీధి కుక్కలు వెంటబడి తరుము తుండటంతో బెంబేలెత్తి పోతున్నారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ముగిసిన అవధూతేంద్ర సరస్వతి స్వామి మందిర వార్షికోత్సవాలు



**కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కామేపల్లిలో గత వారం రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయబద్దంగా నిర్వహించిన అవధూతేంద్ర సరస్వతి స్వామి మందిర వార్షికోత్సవాలు గురువారం ప్రశాంతంగా విజయవంతంగా ముగిశాయి. వేడుకలను పురస్కరించుకుని ఏడురోజులు హరేరామ నామ సంకీర్తనలు, సప్తాహం నిర్వహించారు. శివాలయం లో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం స్వామి వారికి కళ్యాణం, శాంతి కళ్యాణం, జర్పారూ శ్రీ రామానుజ దాసు గారిచే మహా భాగవతము ప్రవచనం బలగం భార్గవ్ శర్మ చిన్నారి సాయి రామక్ తో ఇష నరసింహ సర్మలచే చండీ యాగం జరిపారు. ఈ కార్యక్రమంలో భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, గొట్టుపర్తి నాగభూషణం, కేసాగాని వెంకటేశ్వర్లు, నెహ్రూ, నాగుబండి హనుమంతరావు, నాగేష్, శ్రీనివాస్, బైరోజు శ్రీనివాసాచారి, పెరుగు సైదులు, కేసగాని నాగేష్, సర్వమహాలక్ష్మి, భాగ్యము తదితరులు పాల్గొన్నారు.




## సకాలంలో వైద్యం అందక పశువు మృతి

### -వెటర్నటి సిబ్బంది నిర్లక్ష్యమే కారణం అంటున్న రైతు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సకాలంలో పశు వైద్యం అందక పశువును కోల్పోవల్సి వచ్చిందని, మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన ఉమ్మినేని రవి అనే రైతు తన ఆవేదనను వెలుబుచ్చారు. సీతానగరం గ్రామానికి చెందిన ఉమ్మినేని రవి అనే రైతు గత కొన్ని సంవత్సరాలుగా పాడి పశువులను పెంచుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం తాను పెంచుకుంటున్న పశువుకు అనారోగ్యం చేయడంతో 1969ను సంప్రదించగా వేరే కేసులో ఉన్నామని, సీతానగరం రావడానికి ఆలస్యం అవుతుందని సమాధానం ఇచ్చారు. దీంతో పర్ణశాలలో ఉన్న వెటర్నటీ ఆసుపత్రిని సంప్రదించగా వేరే గ్రామంలో వ్యాక్సినేషన్ ప్రోగ్రాంలో ఉన్నామని సిబ్బంది సమాధానం ఇచ్చారు. ఎంత ప్రయత్నించినా వెటర్నరీ సిబ్బంది అందుబాటులోకి లేకపోవడంతో మధ్యాహ్నం పశువు మృతిచెందిందని, ఎంతో ప్రేమగా పెంచుకుంటున్న పశువును కోల్పోవాల్సి వచ్చిందని వాపోయాడు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా వెటర్నరీ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

## అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలి -టీడబ్ల్యూజేఎఫ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలతో పాటు డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు పూదోట సూరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌కు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోండి

సారపాక, ప్రభాతవార్త:

తెలంగాణలో జనసేన కోసం పని చేసే ప్రతి కార్యకర్త భద్రత భరోసా కోసం రూ.5లక్షల భీమా, ప్రమాదవశాత్తు గురైతే ఆసుపత్రిలో రూ.50వేల మెడికల్ పాలసీ విధానంతో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రవేశపెట్టిన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం సారపాక భద్రాచలం రోడ్‌లో గల శ్రీ ద్వారకా సాయి టెంట్ హౌస్ షాప్ దగ్గర వచ్చే ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు నిర్వహింపబడుతుందని, కావలసిన పత్రాలు ఫోటో, ఆధార్ కార్డు, రూ.500, పూర్తి అయిన తరువాత ఐడీ కార్డు, ఇన్సూరెన్స్ కాపీ అందజేయబడుతుందని జనసేన కార్యకర్తలు అన్నారు. వివరాలకు అంకబాబు 9949405266 , వెంకటేశ్వరరావు 9703499020 నెంబర్‌లను సంప్రదించాల్సిందిగా వారు కోరారు.

# ఇంటి వద్దకే తపాలా సేవలు

### -ఈ నెల 20 నుండి 24 వరకు తపాలా శాఖ పొదుపు ఖాతా మహోత్సవాలు

### -భద్రాచలం నార్త్ డివిజన్ పోస్టల్ ఇంచార్జ్ ఏఎస్పీ వి.సుచేందర్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తపాలా శాఖ సిబ్బంది గ్రామాలలో ప్రజల ఇంటి వద్దకే వెళ్ళి తపాలా సేవలందించాలని భద్రాచలం నార్త్ సబ్ డివిజన్ పోస్టల్ ఇంచార్జ్ ఏఎస్పీ వి.సుచేందర్ సిబ్బందికి తెలిపారు. దుమ్ముగూడెం సబ్ పోస్టాఫీసు నందు గురువారం తపాలా శాఖ సిబ్బందితో ఒక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. దేశవ్యాప్తంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి 24 వరకు పొదుపు ఖాతా మహోత్సవాలు జరుగుతున్నాయని అందుకు గాని సిబ్బంది గ్రామాలలో ప్రజల ఇంటి వద్దకే వెళ్ళి పొదుపు ఖాతాల గురించి ప్రజలకు వివరించారు. తెలిపారు. అనంతరం సిబ్బందితో కలిసి దుమ్ముగూడెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పోస్టల్ శాఖ ద్వారా వినియోగదారులకు న్యాయమైన సేవలందిస్తున్నామని, వివిధ రకాల స్కీంలు పోస్టల్ శాఖలో అందిస్తున్నట్లు, ప్రతి ఒక్కరూ పోస్టల్ శాఖలో ఖాతాలు తెరిచి పోస్టల్ శాఖ సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ విధానం అమలులోకి వచ్చిందని, ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా రికరింగ్ డిపాజిట్, టైమ్ డిపాజిట్, పీపీఎఫ్ ఖాతాలో చేసుకునే సదుపాయం అందుబాటులోకి వచ్చిందని ఆయన ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలో తపాలా శాఖ పొదుపు ఖాతా మహోత్సవ ర్యాలీని సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్‌పీఎం జానకిరాముడు, మెయిల్ వర్సెస్ ఆనందగోపాల్, దుర్గాప్రసాద్, పోస్ట్‌మెన్ కిరణ్, బీపీఎంలు కోటిరెడ్డి, సాగర్, వీరరాఘవరెడ్డి, ఆదిలక్ష్మి, నీరజ, పాషా, వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి -సీఐటీయూ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు ,మినీ టీచర్స్ సమస్యల పరిష్కారం కోసం మార్చి 1,2,3 తేదీలలో తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకురాలు జి.పద్మ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఉన్న యలమంచి సీతారామయ్య భవన్‌లో చర్ల, దుమ్ముగూడెం మండలాల ప్రాజెక్టు కమిటీల సంయుక్త సమావేశం పాయం రాధకుమారి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి సీఐటీయూ నాయకురాలు జి.పద్మ పాల్గొని మాట్లాడుతూ .. అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు, మినీ టీచర్స్‌కు గ్రాట్యుటీ చట్టం అమలు చేయాలని, కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం ఐసీడీఎస్‌ను బలహీన పరుస్తుందని ఆమె విమర్శించారు. బడ్జెట్‌లో నిధుల కోత పెట్టి పిల్లలకు అందించే పౌష్టికాహారాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం తగ్గించే ప్రక్రియకు పూనుకుందని ఆమె దుయ్యబట్టారు. రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న ఈ తరుణంలో చాలి చాలని జీతాలతో అంగన్‌వాడీ సిబ్బంది, కుటుంబాన్ని పోషించుకుంటున్నాయని, వారి యొక్క ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ సిబ్బందికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మార్చి 1న ప్రాజెక్టు కేంద్రాల వద్ద సమ్మె జరుగుతుందని, 2,3 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వంట వార్పు, దీక్షలు, ధర్నాలు నిర్వహిస్తామని, ఈ ధర్నా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ సిబ్బంది అందరూ పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. సీఐటీయూ అనుబంధ అంగన్ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం.విజయశీల, కమలాదేవీ, కృష్ణవేణి, స్వరూప, కమల మనోహరి, రమణ, లలిత, సుశీల, వెంకటరమణ, కాంచన మాల, సమ్మక్క, పుష్ప, నాగమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ప్లీనరీ సమావేశానికి ఛత్తీస్‌ఘడ్ బయలుదేరిన పొదెం వీరయ్య

భద్రాచలం ప్రభాతవార్త:

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్లీనర్ సమావేశానికి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం రాజధాని రాయపూర్‌కు ఏఐసీసీ సభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య గురువారం బయలుదేరారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, రాయల నాగేశ్వరరావు, నల్లపు దుర్గాప్రసాద్, వద్ద నారాయణరావు, భద్రాచల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, సరేళ్ళ వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ బృందం పాల్గొన్నారు.



## గిరిజన మెడికల్ విద్యార్థినిని మానసికంగా హింసించినద్రోహులను శిక్షించాలి



కొడకండ్ల, ఫిబ్రవరి23 (ప్రభాతవార్త) : కెఎంసి ఆస్పత్రిలో సీనియర్ వేధింపులకు తాళలేక జూనియర్ విద్యార్థి ధరావత్ప్రీతి ఆత్మహత్యాయత్నంపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, ద్రోహులను కఠినంగా శిక్షించాలని జైభారత్ ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర సన్నాహక కన్వీనర్ భూక్య శ్రీను నాయక్ డిమాండ్చేశారు. ఒక గిరిజన అమ్మాయిపట్ల జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వమే బాధ్యత వహించి సీనియర్ విద్యార్థి డాక్టర్ డిగ్రీని రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే గిరిజన విద్యార్థి పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ లను సస్పెండ్ చేయాలని గిరిజన సమాజం డిమాండ్ చేస్తుందన్నారు. ధరావత్ ప్రీతి గిరిజన బాలిక ఎన్నో ఉన్నత ఆశయాలతో పట్టుదలతో మెడికల్ విద్య అభ్యసించి పేదప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో వైద్యరంగం వైపు అడుగులు వేసి ఎంజీఎంలో జూనియర్గా సేవలు చేస్తున్న తరుణంలో సీనియర్ డాక్టర్ ఎన్నో విధాలుగా మానసికంగా చాలారోజుల నుంచి హింస్తున్నా అతని అమ్మాయి తల్లిదండ్రులు ఫిర్యాదుచేసినా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ఘటన జరిగిందని, ఉన్నతాధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని గిరిజన అమ్మాయికిన్యాయం చేయాలని డిమాండ్చేశారు.




## పొదుపు సంఘాల ద్వారా ప్రజల వద్దకు పెన్షన్ సౌకర్యం



బోనకల్, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త) : ఏపీజీవీబీ గ్రామీణ వికాస్ బ్యాంక్ కలకాట బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో ప్రజల వద్దకు పెన్షన్ సౌకర్యం కోసం పొదుపు సంఘాల ద్వారా పొదుపు చేసుకొని పెన్షన్ పథకాలను అమలు పరుచుకొని భవిష్యత్తు కాలంలో పొదుపు ద్వారా ఆర్థిక లావాదేవీలు అభివృద్ధి పరుచుకునేందుకు సంఘటితంగా పొదుపులు చేసుకొని బ్యాంకు వడ్డీ ద్వారా రైతులు, సామాన్యులు, పొదుపు సంఘాల వారు అభివృద్ధి కావాలని గ్రామీణ వికాస్ బ్యాంక్ కలకోట మేనేజర్ ప్రదీప్కుమార్ గురువారం పేర్కొన్నారు. ఆళ్ళపాడు గ్రామంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన బ్యాంకు పొదుపు సంస్థలను బ్యాంకుల ద్వారా అభివృద్ధి చేసుకోవాలని గ్రామ ప్రజలతో గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులతో మిమిక్రీ ద్వారా ప్రజలకు అర్థమయ్యే విధంగా పొదుపుని ఏలా చేసుకోవాలో ప్రజలకు అర్థమయ్యేలా మిమిక్రీ ద్వారా మిమిక్రీ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కలకోట బ్రాంచ్ వారికి సర్పంచ్ తిరుపతిరావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వికాస్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ చిరంజీవి, బ్యాంకు మిత్ర ఖాతాదారులు, పొదుపు లబ్దిదారులు పాల్గొన్నారు.

# కేసిఆర్ పాలనలో పేదలకు ఒరిగిందేమి లేదు

**-హాథ్సేహాథ్ యాత్రలో డాక్టర్ భూక్య**



మహబూబాబాద్రూరల్,ఫిబ్రవరి23,(ప్రభాతవార్త): సకల జనులు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్రావు తొమ్మిది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి మేలు జరుగలేదని, మున్సిపల్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఉమామురళీనాయక్ అన్నారు. గురువారం ఏఐసిసి, పిసిసి కమిటీల పిలుపుమేరకు రాహుల్ గాంధీ సందేశాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలియజేయడం కోసం హాథ్ సే హాథ్ యాత్రను మండలంలోని అయోధ్య, ముడుపుగల్, భజనతండాలలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే 2024కొత్తసంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో, దేశంలో ఏర్పడుతుందని ఇందిరమ్మ కన్న కలలను సోనియా, రాహుల్, ప్రియాంక, మల్లిఖార్జునఖర్గే,రేవంత్రెడ్డిలు నిజం చేయడానికి అనేక పథకాలను అమలు చేయబోతున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ప్రతి కుటుంబానికి 500లకే గ్యాస్ సిలిండర్, రైతుకు బ్యాంకులో రూ.2లక్షల రుణమాఫీ, రైతుకూలీలకు ఆర్థికసాయం, ఉపాధి కూలీలను ఆదుకోవడం ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటే రూ.5లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కేసిఆర్ పాలనలో, మహబూబాబాద్ ప్రాంతంలోని ఎమ్మెల్యే శంకర్నాయక్ భూకబ్జాలకు పాల్పడుతున్నాడని ప్రశ్నించినవారిపై అనుచరులతో దాడులు చేయిస్తున్నారని ఇలాంటివాటిని ప్రజలు తీవ్రంగా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ దుండి శ్రీనివాస్, రవీందర్, మాజీ వార్డు కౌన్సిలర్ చెలమల నారాయణ, దేవరం ప్రకాష్రెడ్డి,చుక్కల ఉదయ్చందర్, తోట శ్రీనివాస్,హెచ్ కృష్ణ, వార్డు కౌన్సిలర్, పట్టణ అధ్యక్షులు గుండా పోతురాజు రాజు, ఖలీల్, వాంకుడోతు వీరేందర్, భూక్య హోంజి, భూక్య శంకర్,విజయలక్ష్మి, స్వర్ణలత, సునిల్,సురేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

## కొన్నె గ్రామంలో పెద్దమ్మతల్లి పండుగ



బచ్చన్నపేట, ఫిబ్రవరి23 (ప్రభాతవార్త) : మండలంలోని కొన్నె గ్రామంలో ముదిరాజుల కులదైవం పెద్దమ్మతల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లి పండుగలో భాగంగా కార్యక్రమాలు పుట్టబంగారం తేవడం, గంగతెప్పకి వెళ్లడం, గటపుకుండ, పెద్దమ్మతల్లికి బోనాలు అనంతరం పెద్దమ్మ పెద్దరాజు కళ్యాణం, పెద్దమ్మ కథచెప్పడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వేముల వెంకటగౌడ్, ముదిరాజ్ కులపెద్దలు యాట రాంచంద్రయ్య, పిట్టల ఇస్తారి, కూరామ్ భాస్కర్, తెలుశ్రీనివాస్, పసుల సిద్దిరాములు, వెంకటేష్, కనకయ్య, పిట్టల బిక్షపతి, తేలు బైరయ్య, రాములు,శివకుమార్ నరేష్, గ్రామపెద్దలు తాటికొండ నర్సింహాచారి, అంబాల ప్రభాకర్ పాల్గొన్నారు.

# చేతన్ పౌండేషన్ సేవలు గొప్పవి

**ఎమ్మెల్యే హరిప్రియ నాయక్**



బయ్యారం ఫిబ్రవరి 23(ప్రభాతవార్త): సమాజసేవే లక్ష్యంగా ఎంచుకుని బడుగు బలహీనవర్గాల కు చేయూత నిస్తూ వారి జీవితాలలో మసకను తొలగిస్తున్న చేతన్పౌండేషన్ సేవలు చాలా గొప్పవని చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని ఇల్లందు ఎమ్మెల్యేబానోత్ హరిప్రియనాయక్ అన్నారు.గురువారం మండలంలోని కొత్తపేటలో ప్రవాస భారతీయులు వెనిగళ్లరవి రేణుక దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న ఈ పౌండేషన్ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. గురువారం కొత్తపేటలో చేతన్ పౌండేషన్ ద్వారా పేదలకు దివ్యాంగులకు,మహిళలకు విద్యార్థులకు వివిధ వస్తువులను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు.ఈ వంపిణీ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే మాట్లాడుతూ విదేశాలలో ఎందరో ఉన్నతమైన ఉద్యోగాలు ,పెద్దపెద్ద వ్యాపారాలు చేస్తున్నారని కాని సమాజ సేవ చెయ్యాలనే అభిలాష కలిగిన రవిలాంటి వ్యక్తులు కొందరే ఉంటారని వారి సేవలను కొనియాడారు. కన్నతల్లి లాంటి ఉన్న ఊరును మర్చిపోకుండా ఊరు బాగుకోరు కోడమే గాకుండా పేదప్రజలకు సాహాయం చేసే గుణం ఉండటమే గొప్పతన మన్నారు.ఇంకా పర్యావరణ పరిరక్షణ కోసం కూడా కృషిచేస్తున్న మీ తీరు అబినంద నీయమన్నారు.ఇంకా భవిష్యత్లో అనేక సహాయక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.అనంతరం తోపుడు బండ్లు,కుట్టు మిషన్లు,గ్రుయిండర్లు,పలు పాఠశాలలకు బేంచీలు, ప్రింటర్లు,స్కూల్బ్యాగులు,పరిక్షప్యాడులు,ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలవైస్ యంపిపి తాతాగణేష్,సర్పంచ్ ఇర్పమమత,ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి వెంకటేశ్వరరావు (డివి) అనిల్కుమార్,ప్రాదరావు,ఎన్ఆర్ఐ బయ్యారం నివాసీ సంస్థ సభ్యులు బొందలపాటి రమేష్, రాంమోహన్రావు, సీతారాములు, వెనిగళ్లవెంకటేశ్వరరావు,బయ్యారం ఉన్నత పాఠశా ఇంచార్జీ హెచ్యం వట్టలింగరాజు,సింగారం యుపిఎస్ హెచ్యం బిచ్చానాయక్, శ్రీను,రేఖవ్పలయ్య,రేపాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆధ్య డెంటల్ హాస్పటల్ను ప్రారంభించిన ఎమ్మెల్యే

రఘునాథపల్లి, ఫిబ్రవరి23(ప్రభాతవార్త) : మండలకేంద్రంలోని ఆర్పిఎస్ కాంప్లెక్స్ వద్ద రఘునాథపల్లి వాస్తవ్యుడైన డాక్టర్ కొడగాని పూర్ణచందర్ బీడీఎస్ చేత ఏర్పాటుచేసిన శ్రీ ఆధ్య డెంటల్ ఆస్పత్రిని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రాజయ్య ఆస్పత్రిలో అందిస్తున్న వైద్యసేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధ్య డెంటల్ ఆస్పత్రిలో అత్యాధునిక సౌకర్యాలతో అనుభవజ్ఞుడైన యువ వైద్యుని చేత ఏర్పాటుచేసిన వైద్యసేవలను మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బొల్లం అజయ్, పోకల శివకుమార్, కోళ్లరవిగౌడ్, నరేందర్, ముసిపట్ల విజయ్, ు దుబ్బాక హరీష్, తిప్పారపు రమ్య, గుగులోతు కొంరెల్లి, జెరిపోతుల మహేందర్, కొడగాని సృజన్ పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం



డోర్నకల్,ఫిబ్రవరి23,(ప్రభాతవార్త): నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.గురువారం మండలంలోని బొడ్యాతండా దేవుజానాయక్, వకీరుతండా పార్టీ అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్ తల్లి ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలునాయక్, సర్పంచ్ గుగులోతు సునితవీరన్న,ఉపసర్పంచ్ నందునాయక్,రాయల వెంకటేశ్వర్ రావు, రామనాథం,కాడెం బాబు,వెంకన్న,నందూరి బాబు పాల్గొన్నారు.




# మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించాలి



కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త: మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా సైనిక సంక్షేమాధికారి కొండపల్లి శ్రీరాం అన్నారు. జిల్లాలోని మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి వారి కార్యాలయంలో ఖమ్మం వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. సమావేశంలో మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాజీ సైనికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జింకా అల్లూరయ్య, నాగేశ్వరరావు, మొహినుద్దీన్, డాంగే, ఉపేందర్‌రావు, సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

చండ్రుగొండ, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:



ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బీజేపీ అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి భూక్యా ప్రసాద్ అన్నారు. చండ్రుగొండ మండలం అయ్యన్నపాలెంలో బీజేపీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అవినీతి పాలన అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. ఇప్పటికి రెండు సార్లు మాయమాటలు, మోసపూరిత వాగ్దానాలతో మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు సిద్దమౌతున్న బీఆర్ఎస్ పార్టీకి తగిన రీతిలో బుద్ది చెప్పాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో పంచాయతీల్లో వైకుంఠధామాలు, డంపింగ్ షెడ్లు కట్టుకుంటు వారి ఫోటోలు పెట్టుకుంటున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు అర్థం అయ్యే రీతిలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో నిరంజన్‌దాస్, అమరచంద్ పవర్, గుగులోత్ నీలవర్ణ, గుగులోత్ రాజేష్ నాయక్, మోహన్‌నాయక్‌లు పాల్గొన్నారు.

## సారేపల్లి నాగశిరోమణికి ప్రముఖుల ఘన నివాళి

చండ్రుగొండ, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:



బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సారేపల్లి శేఖర్ సతీమణి నాగశిరోమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. చండ్రుగొండలో గురువారం ఆమె దశదిన కర్మలకు పలువురు ప్రముఖులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, కాసాని అయిలయ్య, అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు జూరె ఆదినారాయణ, ఎంపీపీ పార్వతి, కృష్ణారెడినడ, జెడ్పీటీసీ వెంకటరెడ్డి, పలు పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సారేపల్లి శేఖర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## వాలీబాల్ కిట్లను అందజేసిన నాగా సీతారాములు

సుజాతనగర్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:



మండలంలోని గరీబ్‌పేట టలోని యువకులకు టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు రెండు వాలీబాల్ కిట్లను అందించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ కరీంపాషా, ఓబీసీ అధ్యక్షుడు కసనబోయిన లక్ష్మణ్, రెడ్డిబోయిన వెంకన్న, నర్సింగ్ బిక్షం, ఉప్పలయ్య, గోగుల మల్లయ్య, యువ క్రీడాకారులు గోండ్రు నవీన్, మదనాల నవీన్, బైకాని పండు, వాగ్దాని బన్ను, అఖిల్, బత్తుల శివ, గండమాల వర్దన్, తాటికాయల చందు, పూర్ణాచారి, దగ్గుల శివ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో నీటి సమస్య తీర్చండి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

పాల్వంచ, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:



నియోజకవర్గంలో ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు నీటి సమస్యతో అల్లాడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే వనమా మీ సొంత ఊర్లో నీటి సమస్య మీకు కనిపించడం లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రశ్నించారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి హమాలీ కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు మంచి నీరు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం, పాల్వంచ నాకు రెండు కళ్ల అని చెప్పుకునే ఎమ్మెల్యే వారం రోజులుగా హమాలీ కాలనీలో నీరు రాకపోతే ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. అనంతరం పలువురు పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, రమణ, మరియమ్మ, పూనెం మూతమ్మ, చింతలచెరువు కమల పాల్గొన్నారు.



## కంటి వెలుగు శిబిరం ప్రారంబించిన ఎంపీపీ

పినపాక ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నేత్ర సమస్యల శాశ్వత పరిష్కారం కోసం కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తుంది. కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ గుమ్మడి గాంధీ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అందులో భాగంగా మారుమూల గ్రామాలలో సైతం ప్రజలకు అందుబాటులో నాణ్యమైన ఉచిత వైద్య వైద్యం అందించాలని దృఢ సంకల్పంతో ఎన్నో పథకాలు రచించి విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరిని బాధిస్తున్నా నేత్ర సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే సంకల్పంతో రాష్ట్రంలోని ప్రజలందరికీ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ బాధితులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి నేత్ర సమస్యలు ఉన్నవారికి ఉచితంగా కళ్ళజోళ్లను సైతం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సర్పంచ్ అనిల్, వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణి క్వార్టర్స్ ప్రారంభించిన మంత్రి కేటీఆర్

భూపాలపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని మంజూర్‌నగర్ సమీపంలో రామప్పకాలనీ వద్ద సింగరేణి ఆధ్వర్యంలో కార్మికుల సౌకర్యం కోసం రూ. 229 కోట్లతో నిర్మించిన 994 డబుల్ బెడ్ రూం క్వార్టర్స్‌ను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపి పసునూటి దయాకర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, ఎంఎల్‌సి సిరికొండ మధుసూదనాచారి, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ హాజరయ్యారు. సింగరేణి సంస్థ అత్యాధునికమైన సౌకర్యవంతమైన క్వార్టర్స్‌ను నిర్మించటంపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి ప్రగతిని ప్రతిబింబించే విధంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సాధించిన ప్రగతిని మంత్రులకు సీఎండీ శ్రీధర్ వివరించారు. సింగరేణిలో 224 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను పూర్తి చేశామని, పర్యావరణహిత బొగ్గు రవాణ కోసం 54 కిలో మీటర్ల పొడవైన ప్రత్యేక రైలు మార్గంను కొత్తగూడెం సత్తుపల్లి మధ్య నిర్మించటం జరుగుతుందని వెల్లడించారు. సింగరేణి గుర్తింపు సంఘం అధ్యక్షుడు బి వెంకట్రావు, నాయకులు మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య, ఏఐటియుసి నాయకులు కొరిమి రాజ్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, రాష్ట్ర ప్రభుత్వ ఇంధన కార్యదర్శి సునీల్ శర్మ, జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, సింగరేణి డైరెక్టర్‌లు ఎన్ బలరాం, భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, జీఎం రమేష్‌బాబు, ఆనందరావు, బసవయ్య, ఏరియా పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా మైనింగ్, రెవెన్యూ అధికారుల తనిఖీలు

**- కలెక్టర్ ఆదేశాలతో**

**కదిలిన యంత్రాంగం**

**- 23 లారీలు, 17 ట్రాక్టర్లు, 3 జేసీబీలకు జరిమానాలు**




కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త: మట్టి, ఇసుక అక్రమ రవాణా చేసే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మైనింగ్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అట్టి ఆదేశాలపై కదిలిన మైనింగ్, రెవెన్యూ అధికారులు రెండు రోజులుగా జిల్లాలో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. బుధవారం మైనింగ్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పాల్వంచ మండల పరిధిలోని తోగ్గూడెంలోని సతీష్ క్వారీలో అక్రమంగా డ్రిల్లింగ్ చేస్తున్నారనే పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఒక టిప్పర్, ఒక బ్రేకర్, రెండు ప్రొక్లైన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు మైనింగ్ ఏడీ జయసింగ్ తెలిపారు. అనుమతులు లేకుండా మట్టి, రాళ్లు, ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు, వాహనాల సీజ్ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మట్టి, ఇసుక రవాణా జరిగే ప్రాంతాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అనుదీప్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాల్వంచ మండల పరిధిలో మట్టి, అక్రమ ఇసుక రవాణాపై మైనింగ్, రెవెన్యూ, పోలీసులు సంయుక్తంగా దాడులు జరిపి 23 లారీలు, 17 ట్రాక్టర్లు, 3 జేసీబీలు పట్టుకున్నారని చెప్పారు. వీరి నుంచి రూ.12 లక్షల 65 వేల జరిమానా వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. ఇసుక, మట్టి అక్రమ రవాణా దందా నియంత్రణకు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.




## గంజాయి స్వాధీనం

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త: పాల్వంచ రూరల్ పోలీసులు గురువారం రెండు కేజీల 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. గంజాయికి అలవాటు పడ్డ రుద్రంపూర్‌కు చెందిన దుర్గాప్రసాద్, లక్ష్మీదేవిపల్లి మండలానికి చెందిన శెట్టిపల్లి శరత్‌బాబులు దొంకరాయిలోని రాజును సంప్రదించి అతని వద్ద నుంచి గంజాయిని కొనుగోలు చేశారు. ఎవరికి అనుమానం రాకుండా ఉండటం కోసం బైక్‌పై వెళ్లి రుద్రంపూర్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలో పాల్వంచ మండలం బసవతారక కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసుల కంటపడనదరు. అనుమానాస్పదంగా ఉన్న వారి ప్రవర్తన చూసి బైక్‌ను ఆపి తనిఖీ చేయగా బ్యాగులో గంజాయి బయటపడింది. నింధితులిద్దరిని స్టేషన్‌కు తరలించి విచారణ నిర్వహించారు. మూడో ముద్దాయి రాజు పరారీలో ఉండగా అతని కోసం గాలిస్తున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.44 వేలు ఉంటుందని అంచనా. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## ముగిసిన రెండురోజుల శిక్షణా తరగతులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:



స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ అనే అంశంపై గత రెండు రోజులుగా నిర్వహించిన శిక్షణా తరగతులు గురువారంతో ముగిశాయి. బుధ, గురువారాల్లో టాస్క్ ట్రైనర్ జే.రాజేష్ పాల్గొని విద్యార్థినులకు పోటీ పరీక్షల్లో విజయాన్ని సాధించే దిశగా కావాల్సిన మెళకువలను గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతా శారద, టాస్క్ కో ఆర్డినేటర్ ఆశాజ్యోతి, సునీత పాల్గొన్నారు.

## ఆరోగ్య సదస్సు కరపత్రాలు ఆవిష్కరణ

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:



ఆరోగ్యమే మహా భాగ్యం అని ఆరోగ్యానికి అందరికీ అందించాలనే తపనతో ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ఆరోగ్య సదస్సును జరుపుకోవడం అభినందనీయమని సీనియర్ సర్జన్, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ రమేష్‌బాబు అన్నారు. గురువారం ఆయన ఇంటిపై గార్డెన్‌లో జరిగిన కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వివిధ వైద్య విధానాలకు సంబంధించిన ప్రముఖ వైద్యులు పాల్గొని ఆరోగ్య అభిమానులకు పలు సూచనలు, సలహాలు చేస్తారని, వారి సందేహాలను నివృత్తి చేస్తారని అన్నారు. ఈ నెల 26వ తేదీన ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగే ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు. ఆరోగ్య సదస్సు కో ఆర్డినేటర్ బత్తుల కృష్ణయ్య, ప్రకృతి ఆశ్రమం సభ్యులు బాలశౌరి, నాగా సీతారాములు, యెర్రా కామేష్, ప్రకృతి ఆశ్రమం కో ఆర్డినేటర్ సుగుణారావు, బంగారి శంకర్, ముత్యాల రాజేష్, పాషాలు పాల్గొన్నారు.

## ముబిన్‌పాషాకు జాతీయ యువ పురస్కారం

జూలూరుపాడు, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:



ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ నేషనల్ యూత్ అవార్డు గ్రహీత తెలంగాణ రాష్ట్రం జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన యువ విద్యార్థి ఎస్‌కే ముబిన్‌పాషాకు జాతీయ యువజన అవార్డు లభించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ విద్యార్థికి పతకం, ప్రశంసా పత్రం అందించారు. రూ.10 వేలు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాసీం, బొడ్డు శ్రీనివాస్, హెచ్‌ఎం జ్యోతిరాణి, కలానయణిలు పాల్గొన్నారు.

## గంజాయిని పట్టుకున్న త్రీటౌన్ పోలీసులు

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త: అక్రమంగా తరలిస్తున్న గంజాయిని కొత్తగూడెం త్రీటౌన్ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఎంహెచ్ 04 టీఎఫ్ 7107 నంబర్ గల టాటా ఏస్ గూడ్స్ వాహనంలో నాలుగు కేజీల గంజాయిని తరలిస్తున్నారు. పోలీసులు అడ్డుకొని పరిశీలించగా గంజాయి ఉన్నట్లు బయటపడింది. దీని విలువ రూ.78,500 ఉంటుందని చెప్పారు. వాహనంతో పాటు గంజాయి తరలిస్తున్న షాహిన్ యూసుఫ్ ఖాన్, మోషిన్ కాదం ఆలీ షేక్‌లు ముంబాలోయిన మంకుర్డ్ ఏరియాకు ఈ గంజాయిని తరలిస్తున్నట్లు తెలిసింది. వీరిని పోలీసులు పట్టుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు ఇద్దరిపై కేసులు నమోదు చేశారు.



## పోక్సో కేసులో నింధితునికి 25 సంవత్సరాలు కఠినకారాగారశిక్ష

**- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:



దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని తూరుబాక గ్రామంలో 2018వ సంవత్సరంలో 16 నెలల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ నింధితుడు అజ్మీరా సాయి కిరణ్‌కు 25 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానాను విధిస్తూ గౌరవ ఫస్ట్ క్లాస్ అడిషనల్ సెషన్స్ కోర్టు జడ్జి శ్యాంశ్రీ తీర్పు వెలువరించారు. దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో పోక్సో యాక్టు 2012 ప్రకారం అపనపటి సీఐ బాలకృష్ణ కేసు నమోదు చేశారు. ఈకేసునకు విచారణాధికారిగా అప్పటి భద్రాచలం ఏఎస్పీ సంగ్రామ్‌సింగ్‌పాటిల్ సమగ్ర దర్యాప్తు చేపట్టి కోర్టు వారికి పూర్తి సాక్ష్యాధారాలను సమర్పించారు. ఈ కేసులో నింధితుడికి శిక్ష పడే విధంగా కృషి చేసిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవీడీ లక్ష్మీ, దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్, కోర్టు డ్యూటీ అధికారులు, హెడ్ కానిస్టేబుల్ హరిగోపాల్, కానిస్టేబుల్ హనుమంతరావులను ఎస్పీ తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.

## గ్రంథాలయంలో ఉచిత వైఫై ఏర్పాటు

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం జిల్లాకేంద్ర గ్రంథాలయంలో డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వివిధ ఉద్యోగ పోటీ పరీక్షలకు చదువుతున్న యువతీ, యువకుల కోసం ఉచిత అన్‌లిమిటెడ్ వైఫై కనెక్షన్ ఏర్పాటు చేయించారు. రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గ్రూప్ 1,2,3,4, ఎస్సై, కానిస్టేబుల్, వివిధ ఉద్యోగాలకు ప్రిపరేషన్ అవుతున్న కొత్తగూడెం, పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు వారి ఉపయోగార్థం ఉచిత అన్‌లిమిటెడ్ వైఫై కనెక్షన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎస్ఆర్ ట్రస్టు కో ఆరినటేటర్ మోదుగు జోగారావు, ట్రస్టు మేనేజర్ ప్రభాకర్, గ్రంథాలయం లైబ్రేరియన్, యువతీ యువకులు పాల్గొన్నారు.



# పినపాకకు నిధుల వరద

**- అభివృద్ధికి రూ.100కోట్ల నిధుల కేటాయింపు**

**- వేగవంతంగా పనుల ప్రారంభానికి శ్రీకారం**

**- వచ్చే విద్యాసంవత్సరం నుంచే మణుగూరు పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభం**

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:*

పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రూ.100కోట్ల ప్రత్యేక నిధులను విడుదల చేశారని తెలంగాణ ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రకటించారు. ఆయన గురువారం స్థానిక విలేకరులతో మణుగూరు క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుంచి పినపాక అభివృద్ధి కోసం కేటాయించబడ్డ నిధులతో చేపట్టనున్న 487 పనులకు సంబంధించి నివేధిక విడుదల చేశారు. మండలాలవారీగా నియోజకవర్గ పరిధిలోని ప్రతీ మండలంలోనూ చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమగ్రనివేధికను విలేకరుల ముందు ఉంచారు. ప్రధానంగా రూ.18కోట్లతో వ్యవసాయ అవసరాలు తీర్చే వట్టివాగు చెరువును కరకగూడెం మండలంలో తవ్వించేందుకు నిధులు మంజూరయ్యాయని, పనులు అతిత్వరలో ప్రారంభమై రెండు నెలల్లో సాగునీటి చెరువు అందుబాటులోకి రాబోతుందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75వసంతాలు పూర్తైనా ఇప్పటికీ రహదారి వసతికి నోచుకోని నియోజకవర్గంలోని మారుమూల గిరిజన గ్రామాలైన అశ్వాపురం మండలంలోని మనుబోతులగూడెం, మణుగూరు మండలం ఖమ్మంతోగు, బుగ్గ గ్రామాలకు శాశ్వత ప్రాతిపధికన రోడ్లు నిర్మించేందుకు రూ.10కోట్లు వెచ్చించబోతున్నామని రేగా ప్రకటించారు. ఇందుకు సంబంధించి పరిపాలనా అనుమతులు లభించాయని, నిధులు విడుదలతోపాటు పనుల ప్రారంభానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. వీటితోపాటుగా పలుగ్రామాలను ప్రధాన రహదారులకు అనుసంధానం చేస్తూ బీటీ, సీసీ రోడ్ల ఏర్పాటుకు గానూ ప్రణాళికా ప్రక్రియ పూర్తైందని, పలు పనులకు టెండర్లు పిలవడం కూడా జరిగిందని రేగా పేర్కొన్నారు. మణుగూరు మండలం, పట్టణానికి సంబంధించి సుందరీకరణ, ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయించిన ఎఫ్‌డీఎస్ నిధుల నుంచి పలు అభివృద్ధి కార్యక్రమాలకు టెండర్లు పిలిచామన్నారు. ఇందులోభాగంగా మణుగూరు జూనియర్ కళాశాల నుంచి బాంబేకాలనీ గాంధీబొమ్మ సెంటర్‌వరకు రూ.10కోట్ల వ్యయంతో సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటుతో పాటు రహదారి అధునీకరణ పనులు అతిత్వరలో ప్రారంభమవుతాయన్నారు. పట్టణ ప్రజల కళగా మిగిలిన మినీ ట్యాంక్‌బండ్‌పై లైటింగ్ ఏర్పాటుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.2కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఆటోనగర్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ఇప్పటికే కేటాయించబడ్డ స్థలాన్ని అభివృద్ధి చేయడంతో పాఉట మౌళికవసతుల కల్పకకోసం రూ.కోటి కేటాయించామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అందంగా రూపుదిద్దుకుంటున్న సెంట్రల్‌పార్కులో మరిన్ని వసతులు కల్పించి ఓపెన్ జిమ్ ఏర్పాటుచేసేందుకు నిధులు మంజూరుచేశామని రేగా తెలిపారు. సురక్షా బస్టాండ్ అభివృద్ధికి ఇప్పటికే రూ.70లక్షలు నిధులు వినియోగించామని, దీంతోపాటుగా నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌ను ఆధునీకరించడం మూలంగా కళాశాల విద్యార్థులకు, పెరుగుతున్న పట్టణ ప్రజల అవసరాలు తీరడానికి రూ.5కోట్ల నిధులు ఇప్పటికే మంజూరు చేశామన్నారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల చిరకాల కోరికైన పాలిటెక్నిక్ విద్యను రానున్న విద్యాసంవత్సరం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వపరంగా అన్ని అనుమతులతోపాటు వసతుల కల్పనకు నిధులు మంజూరుచేస్తూ జీవో విడుదలైందని రేగా ప్రకటించారు. ఇందులో భాగంగా రూ.38కోట్ల నిధులను పాలిటెక్నిక్ విద్యకు కేటాయించారన్నారు. తక్షణ అవసరాల కోసం రూ.4కోట్ల నిధులను వినియోగించుకునేలా తాత్కాలిక ప్రాతిపధికన తరగతులు ప్రారంభించేందుకు డిగ్రీకళాశాలలో ఏర్పాట్లకు శ్రీకారం చుట్టామన్నారు. జిల్లా పరిధిలోని ప్రతీప్రభుత్వ పాఠశాలలో మణుగూరు పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించి రానున్న విద్యాసంవత్సరంలో మూడు విభాగాలతో ప్రారంభం కానున్న తరగతులకు సంబంధించి వివరాలు అందించడం జరిగిందన్నారు. ఈ ఏడాది జరగబోయే పాలిసెల్ ఎంట్రన్స్ టెస్ట్‌కు మణుగూరు డిగ్రీకళాశాలలో కూడా పరిక్షా కేంద్రాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని పరిసరప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విప్ రేగా కోరారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు, బీఆర్ఎస్‌పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రమాదేవి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కత్తి రాము, అక్కిరెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంపుకొడుతున్న మరుగుదొడ్లు

**- మెయింటినెన్స్ మరిచిన కొత్తగూడెం మున్సిపాలిటీ**

**- ప్రజల ధనం రోడ్డుపాలు**

**- అధ్వాన్నంగా మారిన పోస్టాఫీస్ పబ్లిక్ టాయిలెట్స్**

**- నీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు**

*కొత్తగూడెం మున్సిపాలిటీ, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణానికి




ఏదో ఒక పని నిమిత్తం జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుంచి నిత్యం ప్రజలు వస్తుంటారు. అందులోనే ప్రధాన కూడళ్లలో జనం రద్దీ ఎక్కువగానే ఉంటుంది. అయితే పట్టణంలో ప్రజా మరుగుదొడ్లు ఎక్కడా లేకపోవడంతో పట్టణ ప్రాంతానికి పనుల నిమిత్తం వచ్చే మహిళలు, ప్రజలు మలమూత్ర విసర్జన కోసం పడుతున్న ఇబ్బందులను గుర్తించి కొత్తగూడెం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మరుగుదొడ్లను నిర్మించారు. అయితే అందులో సరైన నీటి వసతి కల్పించాల్సిన అధికారులు దాన్ని మర్చిపోయారు. అత్యవసరంగా మరుగుదొడ్లకు వెళ్లే వారికి కంపుకొడుతున్న మరుగుదొడ్లను



చూసి వాంతులు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంటోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదెక్కడో మారుమూలన ఉందనుకుంటే పర్వాలేదు కానీ పట్టణం నడిబొడ్డున పోస్టాఫీస్ సెంటర్‌లో ఉంది. పోస్టాఫీస్ సెంటర్‌తో పాటు పక్కనే ఉన్న కోర్టుకు వచ్చే వారు కూడా ఈ మరుగుదొడ్లను వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేశారు. అయితే మెయింటినెన్స్ సరిగా లేకపోవడంతో మొత్తం దుర్వాసన వెదజల్లుతోంది.

**- మెయింటినెన్స్ మరిచిన మున్సిపాలిటీ**

ఆర్భాటంగా క్లీన్ అండ్ గ్రీన్ కొత్తగూడెం అంటూ పేరు పెట్టి మరి స్వచ్ఛ మున్సిపాలిటీ కింద నిర్మించిన మరుగుదొడ్ల మెయింటినెన్స్‌ను మున్సిపాలిటీ అధికారులు మర్చిపోయారు.



అందుకు నిదర్శనమే పోస్టాఫీస్ సెంటర్‌లో ఉన్న టాయిలెట్స్. ఎందుకంటే నీళ్లు రాకపోవడంతో, చాలా అర్జెంట్ అయిన వారు చేసేదేమీ లేక నీళ్లు లేకపోయిన లెట్రిన్‌లో పైనే కూర్చొని వచ్చేస్తున్నారు. ఇది తెలియక ఎవరైనా లోనికి



వెళ్తే ఇక వాంతులు చేసుకోవాల్సిందేనంటూ పలువురు చెప్తున్నారు. ఛీ... అధికారులు మరీ ఇలా చేస్తారా... మున్సిపాలిటీలో నిర్మించిన ఈ మరుగుదొడ్ల మెయింటినెన్స్ ఎందుకు మర్చిపోయారంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రజల ధనం మొత్తం రోడ్డుపాలు చేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. బయటి నుంచి చూస్తే మాత్రం పైన వాటర్ ట్యాంకులు దర్శన మిస్తున్నాయి. హమ్మయ్య నీళ్లు ఉన్నాయిలే అనుకొని వెళ్తే మాత్రం ఇక కక్కుకోవడమేనని ప్రజలు చెప్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి మరుగుదొడ్ల మెయింటినెన్స్ చూడాలని, అన్ని మరుగుదొడ్లకు నీటి సౌకర్యం ఉండేలా చూడాలంటూ కోరుతున్నారు.

# పదిలో ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం

**- జిల్లాలో పరీక్ష రాయనున్న 12,490 మంది విద్యార్థులు**

**- టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 23 - ప్రభాతవార్త:*

పదవ తరగతిలో ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గురువారం విద్యాశాఖా ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ పదవ తరగతి పరీక్షలు, మన ఊరు మన బడి, తొలిమెట్టు కార్యక్రమాలపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 12,490 మంది విద్యార్థులు పరీక్షకు హారవుతున్నారని, వీరిలో 6074 మంది బాలురు, 6416 మంది బాలికలు ఉన్నట్లు చెప్పారు. మొత్తం 71 కేంద్రాలను ఏర్పాటు చేశామని, సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు చెప్పారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నట్లు చెప్పారు. మన ఊరు మన బడి కార్యక్రమం గురించి మాట్లాడుతూ... జిల్లాలో ఎంపిక చేసిన 46 మోడల్ పాఠశాలల్లో ప్రారంభించామన్నారు. 29 పూర్తిస్థాయిలో అయ్యాయని, ఈ పనులు పురోగతిలో ఉన్నాయని, 2 పనులు ప్రారంభించాల్సి ఉన్నట్లు చెప్పారు. 13 పాఠశాలల్లో రంగులు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. 5 పాఠశాలలకు డ్యూయల్ డెస్కులు వచ్చినట్లు చెప్పారు. 16 పాఠశాలల్లో చెక్ బోర్డులు ఏర్పాటు చేశామని, 24 పాఠశాలలకు రావాల్సి ఉన్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పరీక్షల సహాయ సంచాలకులు మాధవరావు, అకడమిక్ కో ఆరినడనేటర్ నాగరాజశేఖర్‌లు పాల్గొన్నారు.



# తలసీమియాను నిర్మూలిద్దాం

**- సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం**

**- అడిషనల్ డీసీపీ ఏ.ఎస్.సీ.బోస్**

**- నగరంలో సంకల్ప ఆధ్వర్యంలో తలసీమియా వ్యాదిపై అవగాహన ర్యాలీ**



*ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త) :*

సమాజంలో భయానకంగా మారుతున్న తలసీమియా వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అడిషనల్ డీసీపీ ఏ.ఎస్.సీ.బోస్ పిలుపునిచ్చారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పెవిలియన్ మైదానం నుండి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వరకు తలసీమియా వ్యాదిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించిన అడిషనల్ డీసీపీ బోస్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జిల్లాలో తలసీమియా చిన్నారుల కోసం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. తలసీమియా చిన్నారులకు తమ శాఖ అండగా ఉంటుందన్నారు. చిన్నారులకు అవసరమైన రక్తం దానం చేసేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందన్నారు. సంకల్ప సంస్థ ఆశయం గొప్పదని, తలసీనియా రహిత సమాజం కోసంద వారు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలన్నారు. తలసేమియా రహిత సమాజం కోసం పోరాటం చేస్తున్న సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థకు అండగా నిలబడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరరావు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, వైద్యులు డి.నారాయణ మూర్తాలు మాట్లాడుతూ తలసీమియా నిర్మూలణ కోసం పాటుపడుతూనే చిన్నారులకు సేవలందిస్తున్న సంకల్పకు తమ మద్దతు ఉంటుందన్నారు. తలసీమియా వ్యాధిపై అవగాహన కల్పించే ప్రతి కార్యక్రమంలో తాము పాలుపంచుకుంటామన్నారు. సంకల్ప సంస్థకు, తలసీనియా చిన్నారులకు అండగా ఉంటామన్నారు. చిన్నారుల కోసం రక్తం దానం చేస్తున్న దాతలను వారు అభినందించారు. తలసీమియా అవగాహన ర్యాలీలో చిన్నారులు, వారి తల్లిదండ్రులు, పులిపాటి ప్రసాద్ నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల విద్యార్థులు, ఎంజిల్స్ నర్సింగ్ కళాశాల విద్యార్థినిలతో నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం ఏఆర్ డీఎస్పీ ఈ విజయ్‌బాబు, డాక్టర్ పారా ఉదయ్, డాక్టర్ లక్ష్మీదీపా, సంస్థ కోశాధికారి ప్రొద్దుటూరి రవిచందర్,ఉపాధ్యక్షురాలు పి.పావని, సోషల్ వర్కర్ మమత,అనురాధ, వి ఆర్ విత్ యూ సంస్థ సభ్యులు బోస్ యాదవ్, బ్లడ్ డోనర్ శ్రీకాంత్, సంకల్ప సంస్థ సభ్యులు ఉదయ్‌భాస్కర్, అనిత, నెల్లూరి ఉపేందర్, వి.వెంకటేశ్వర్లు, వీణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటీలో నెహ్రూ యువ కేంద్ర లీడర్ షిప్స్ ట్రైనింగ్




*ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త) :*

నేటి యువత రేపటి దేశ భవిష్యత్ అని పలువురు వక్తలు గురువారం పేర్కొన్నారు. ఖమ్మం ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో 3రోజుల పాటు యువత నాయకత్వ లక్షణాలు, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అనే అంశంపై ఎన్‌వైకె జిల్లా కోఆర్డినేటర్ చింతల అన్వేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ అతిథులుగా ఐవి రమణారావు, స్థానిక కార్పొరేటర్ బిక్కసాని ప్రశాంత్‌లక్ష్మీలు పాల్గొని మాట్లాడుతూ.... దేశ అభివృద్దికి యువతే మూలమని పేర్కొన్నారు. వారంతా సన్మార్గంలో పయనించి సమాజ అభివృద్దికి పాటు పడాలని సూచించారు. పార్లమెంట్, అసెంబ్లీలలో మాట్లాడే స్థాయికి యువత ఎదగాలని ఆకాంక్షించారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాల వలన యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయిన అన్నారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా యువతలో పలు రకాల అంశాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్న కళాశాల యాజమాన్యాన్ని వారు అభినందించారు. విద్యార్థులు ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఇప్పటికే మంచి పేరు ఉన్న ఎస్‌బిఐటీ కళాశాల ఖ్యాతిని మరీంత ఇనుమడింప చేయాలని సూచించారు. అనంతరం కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ.... తమ కళాశాలలో విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంలో యాజమాన్యం అగ్రభాగాన ఉంటుందని అన్నారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి దాత్రీ, ప్రిన్సిపాల్ డా॥ రజి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, ఎకాడమిక్ డైరెక్టర్లు, డా॥ ఎవివి శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, డా॥జి సుభాష్‌చందర్, డా॥ జె రవీందర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కేసీఆర్ అవినీతి పాలన సాగుతోంది

**-మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి**



*భద్రాచలంఅర్బన్, (ప్రభాతవార్త) :*

భద్రాచలం భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండలం కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో 11వేల శక్తి కేంద్రాల్లో జరుగుతున్న స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో భాగంగా పట్టణంలోని రెవెన్యూ కాలనీలో శక్తి కేంద్ర ఇన్చార్జి ముత్యాల శ్రీనివాసరావు అధ్యక్షతన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ను గురువారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముసుగు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ఆరాచక పరిపాలన సాగుతుందని, అవినీతి పరిపాలన సాగుతుందని, కమిషన్ల పేరుతో ప్రాజెక్టు కట్టి లక్షల కోట్లు దోచుకున్నారని, కుటుంబ పాలన సాగుతుందని, కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని ప్రజల ఆరోగ్యం కొరకు ఆరోగ్య భీమా పథకాలను తీసుకొచ్చిందని ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జీవనజ్యోతి ప్రధానమంత్రి సురక్ష భీమా పథకం అటల్ పెన్షన్ పథకాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు గద్దం శ్రీహరి, సూరత్, సుదర్శన్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదరిశ పీసీ.కేశవ్, బీజేవైఎం జిల్లా నాయకులు ములిశెట్టి నిఖిల్, బీజేవైఎం మండల అధ్యక్షులు అన్న నరేష్; గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గుర్రముచ్చు జయరాజు, మండల కార్యదర్శి కాసాని శ్రీనివాస్, దొంతు నాగమణి, పోలింగ్ బూత్ అధ్యక్షులు నారాయణ, లంక విమల, రూప్సీ, బిఎస్.నారాయణ, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు ఎస్ఎల్ఎన్ శర్మ, ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నం సాయి, లక్ష్మణ్, గోపి, అరుణ్, ఆశిక్, ఓ.సాయి, మణికంఠ పాల్గొన్నారు.




## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య

*భద్రాచలం ప్రభాతవార్త:*



భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. భద్రాచల తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 63 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 చొప్పున మొత్తం రూ.63,07,308 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్ట కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్‌రెడ్డి, సరెళ్ళ వెంకటేష్, సాయి, రామకృష్ణ, ప్రభుత్వ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.






## ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటా

**-ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23: ప్రతిఒక్క బీఆర్ఎస్ కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటానని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రతి గ్రామం నుంచి పార్టీలో చేరేందుకు క్యూ కడుతున్నారన్నారు. బీఆర్ఎస్పార్టీతోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని, కేసీఆర్ నాయకత్వాన్ని విశ్వసిస్తూ స్వచ్ఛందంగానే పార్టీలో చేరుతున్నారన్నారు. తొలుత మణుగూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల వారు బీఆర్ఎస్పార్టీలో చేరగా.. అందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, మండల, పట్టణ బీఆర్ఎస్పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన జెడ్పీటీసీ

అశ్వాపురం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త.



మండలపరిధిలోని జగ్గారం పంచాయతీలో 10లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రెండు సీసీ రోడ్డు నిర్మాణపనులను గురువారం జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ ప్రారంభించారు. జగ్గారం సర్పంచ్ సున్నం రాంబాబు,ఉపసర్పంచ్ ఆవుల వెంకన్న,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్,వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్ర ం,యువజన విభాగం నియోజకవర్గ ఉపాధ ్యక్షులు లంకెల రమేష్,నాయకులు ముత్యాల నర్సి ంహారావు,పిట్టా శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ రేగాను కలిసిన జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీనివాస్

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీనివాస్ కలిశారు. క్షయవ్యాధికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న పోరాటంలో రాజకీయపార్టీలు, కార్పోరేట్ పరిశ్రమలు, సంస్థలు, ఎన్జీవోలు, ప్రజాప్రతినిధులు అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. పినపాక నియోజకవర్గంలో 180మంది బ్యాలెన్స్ టీబీ రోగులకు పౌష్టిక ఆహారం కోసం దత్తత తీసుకోవడానికి ముందుకురావాలని ఆయన ఆహ్వానించారు. మెడికల్ ఆఫీసర్ శివకుమార్ పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా డబుల్‌బెడ్ రూం ఇండ్లు కేటాయించాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇండ్లను పార్టీలకు అతీతంగా పేదలకు కేటాయించాలని బీజేపీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపాలిటి పరిధిలోని పెద్దకుంటపల్లి, వేశాలపల్లిలో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇండ్లను రాజకీయాలకు అతీతంగా కేటాయించాలని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్‌ను కోరారు. ఈ సమావేశంలో నాయకులు బట్టు రవి, తుమ్మేటి రాంరెడ్డి, జోరు కృష్ణకాంత్, మందల రఘునాద్‌రెడ్డి, మోతే రమేష్, బండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## సురక్షితమైన ప్రయాణం ఆర్టీసీ బస్సులలో సాధ్యం

అశ్వాపురం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త.



సురక్షితమైన,సుఖవంతమైన ప్రయాణం ఆర్టీసీ బస్సులలోనే సాధ్యమని మణుగూరు డిపో మేనేజర్ స్వామి తెలిపారు.మణుగూరు డిపో ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజలవద్దకు ఆర్టీసీ కార ్యక్రమంలో భాగంగా గురువారం ఆయన రామచంద్రాపురం పంచాయతీలోని గరిడడ్డు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో డిపో మేనేజ ర్ స్వామి మాట్లాడుతూ ఆర్టీసీలో తక్కువ చార్జీలతో సురక్షితంగా గమ్యం చేరవచ్చుని,ఆర్టీసీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సైదులు మాట్లాడుతూ మొండికుంటలో ప్రారంభించిన కార్గో సేవలతో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సరుకులు పంపవచ్చుని,లాజిస్టిక్స్ ద్వారా సుదూర ప్రాంతాలైన బెంగుళూరు,చెన్నయ్‌కు పార్శిల్ కవర్ సేవలు అందుబాటులో వున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం సర్పంచ్ కాక అశోక్,ఆర్టీసీ సిబ్బంది ఉపేందర్,లుర్దయ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అవినీతి పరిపాలన అంతం చేయడమే బిజెపి లక్ష్యం

పినపాక ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పరిపాలన అంతం చేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని మండల అధ్యక్షుడు దూళిపూడి శివప్రసాద్ అన్నారు. మండలంలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో గిరిజన మోర్చా అధ్యక్షుడు ఎట్టి సర్వేశ్వరరావు అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమంలో పాల్గొన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు దులిపూడి శివప్రసాద్ మాట్లాడుతూ.. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకి అవగాహన కల్పిస్తూ, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సాగిస్తున్న అవినీతి, అరాచక పరిపాలనకు చరమగీతం పాడే సంకల్పంతో ప్రజాగోష బీజేపీ భరోసా యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలందరూ బిజెపి పార్టీకి ఓటు వేసి రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల శ్రీనివాసరావు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన సింగరేణి అధికారులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా అధికారులు గురువారం మండలంలో పర్యటించారు. తొలుత ముత్యాలమ్మనగర్, గుట్టమల్లారం, సమితిసింగారం గ్రామపంచాయతీల్లో పర్యటించి సీఎస్ఆర్ నిధుల ద్వారా నిర్మించిన రోడ్లు, సైడ్‌డ్రైన్లను పరిశీలించారు. అనంతరం మణుగూరు మున్సిపాలిటీలోని చినరావిగూడెం, శివలింగాపురం గ్రామాల్లో పర్యటించి రోడ్లు, డ్రైనేజీల పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ మాట్లాడుతూ.. సీఎస్ఆర్ నిధులు రూ.80లక్షల వ్యయంతో 16వర్కులను పూర్తిచేయడం జరిగిందన్నారు. ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, పీఆర్ ఏఈ రెహనాల్డ్, సూపర్‌వైజర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురి నాయకులు ముందస్తు అరెస్ట్

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



భూపాలపల్లి నియోజక వర్గంలో మంత్రుల పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా పోలీసులు పలు పార్టీలకు చెందిన నాయకులను అరెస్ట్ చేశారు. బీజేపీ నాయకులు బట్టు రవి, దొంగల రాజేందర్, సామాల మదుసూదన్‌రెడ్డి, ఆసం సురేష్, బుర్ర సాయి, పృద్వీకుమార్, సీపీఐ నాయకులు క్యాతరాజు సతీష్, సోత్కు ప్రవీణ్, కాంగ్రేస్ పార్టీ నాయకులు ఇస్లావత్ దేవన్, బట్టు కర్ణాకర్, అంబాల శ్రీనివాస్, పొనగంటి శ్రీనివాస్, ఐలవేని రమేష్, నగునూరి రజనీకాంత్, మట్టేవాడ సురేష్‌లు ఉన్నారు.

# ఇల్లెందును రెవెన్యూ డివిజన్ చేయాలి

- పూసపల్లి, కోయగూడెం ఓసీల ప్రవేటీకరణను అడ్డుకుంటాం-సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సాబీర్‌పాషా



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ కొమరారం, బోడు, మాణిక్యారం, సుదిమళ్లలను మండలాలుగా ఏర్పాటు చేయాలని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ ఇల్లెందు పట్టణ, మండల ముఖ్య కార్యకర్తల సమావేశం విఠల్‌రావు భవన్‌లో జరిగింది. ఆయన పాల్గొని మాట్లాడుతూ నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ పోరాటాలు చేస్తున్నామని, పేదల కోసమే కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని, వారి కోసమే పోరాడుతుందని, ఇకపై పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా, కొమరారం, బోడు, మాణిక్యారం, సుదిమళ్లలను మండలాలుగా ప్రకటించే వరకు పోరాడుతూనే ఉంటామని ఆయన తెలిపారు. రెవిన్యూ డివిజన్ సాధించే దిశానిర్దేశంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, కలిసి వచ్చే వారితో కలుపుకుని పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఇల్లెదు ఏరియా అపార బొగ్గు నిక్షేపాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ప్రవేటు వారికి ఇవ్వడం దుర్మార్గమని, పూసపల్లి, కోయగూడెం-3 గనులను ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ, యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేయనున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అధిక ధరలకు హదేలేదని, సామాన్యుడు జీవనం సాగించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు కార్యకర్తలు ముందుండాలని, పార్టీని బలోపేతానికి పార్టీ శ్రేణలేనని తెలిపారు. సమావేశంలో సీపీఐ డివిజన్ కన్వీనర్ కె.సారయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి బ్రహ్మం, జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, పట్టణ మండల కారర్యదర్శులు బంధం నాగయ్య, ఉడుత ఐలయ్య, 23వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, శంషుద్దీన్ వళి, సాంబమూర్తి, బజారు ఆంజనేయులు, బజారు సత్యనారాయణ, బొప్పిశెట్టి సత్యనారాయణ, వడ్ల శ్రీనివాస్, బంటు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌నగర్‌కు కరెంట్ ఇవ్వాలని ధర్నా

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న సీఎస్‌పి బస్తీ గ్రామపంచాయతీ రాజీవ్‌నగర్ శివారు ప్రభుత్వ భూమిలో 2011లో నాటి తహసిల్దార్ పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారని, వారు గత మూడేళ్లుగా ఇళ్లు నిర్మించుకొని నివశిస్తుంటే ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ భూమిని నుంచి గుడిసె వాసుల్ని తలగించాలని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని సీపీఎం నాయకులు తెలిపారు. మూడుళ్లుగా నివాసం ఉంటున్నా కరెంట్ లేక రాత్రుళ్లు కొండచిలువలు, విషపురుగులు కట్టుతున్నా అక్కడే నివాసం ఉంటున్న ప్రజలకు మురికివాడల పథకం కింద కరెంట్ సరఫరా చేయానలి, ఇళ్లకు కరెంటు మీటర్లు ఇవ్వానలి స్థానిక సుభాష్‌నగర్ కరెంట్ ఆఫీస్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేసి ఏడీఈ కోటేశ్వరరావుకు




వినతి పత్రం అందజేశారుకార్యక్రమంలో నాయకులు నబి, మన్యం మోహన్ రావు, సంతోష్, కౌసల్య, వైకుంఠం, వీరభద్రం, వెంకన్న, గోబ్రి యా, మల్లయ్య, సుశీల, చిన్నారి, భవాని, విజయ, జ్యోతి, ప్రమీల, కైరున్, హుస్సేన్, అమ్మి, పద్మ, రమాదేవి, సుజాత, మహేశ్వరి పాల్గొ న్నారు.

## మహిళలకు ఆర్థిక చేయూత ఇవ్వడమే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త : మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆర్థికంగా పురోగమించేందుకు చేయూతనివ్వడమే ప్రధాన లక్ష్యమని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందులోని హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజాభవన్‌లో గురువారం మహిళలకు ఎంఎస్ఎంఈ సౌజనంతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చేయూత అందించడం ద్వారా ప్రతి మహిళ కుటుంబాన్ని ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతుందని అభిప్రాయపడ్డారు. మహిళలకు మెరుగైన నైపుణ్యం కలిగిన టైలరింగ్ విభాగంలో శిక్షణ అందించి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ఎంఎస్ఎంఈ వారి సహకారంతో సుమారు రూ.2 కోట్లతో త్వరలో గార్మెంట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ తయారు చేయించి మహిళలకు ఆర్థికంగా పురోగమించేలా చేయడం కొరకు అనుక్షణం కృషి చేస్తున్నామన్నారు. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకొని బాధ్యతతో ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, హరిప్రియ ఫౌండేషన్ సభ్యులు పరుచూరి వెంకటేశ్వరరావు, జెకే శ్రీను, ఘాజి, ఎంటెక్ మహేందర్, రాజేందర్ పాల్గొన్నారు.

## ముచ్చర్ల నర్సరీలో షెడ్ నెట్ ఏర్పాటు

కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: కామేపల్లి మండలం ముచ్చర్ల నర్సరీలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గురువారం షెడ్ నెట్‌ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, పంచాయితీ,ఇజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానాన్నిప పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి



టేకులపల్లి,ప్రభావార్త: గ్రామీణ క్రీడా మైదానాలకు యువకులు, ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి విద్యాలత అన్నారు. గురువారం తోమ్మిదోమైలు తండా,బేతంపూడి, గోలియాతండా గ్రామపంచాయతీలలో క్రీడా ప్రాంగణాల స్థలాలను పరిశీలించారు. తోమ్మిదోమైలు తండాలో కంటి వెలుగును పరిశీలించారు. కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, పంచాయతీలోని అన్ని గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచులు జర్పులా బిచ్చ, బోడ నిరోషా, ఏపీవో కాళంగి శ్రీనివాస్,కంటి వెలుగు వైద్యాధికారి శ్రావణి, ఫాతిమా, సతీష్, సూపర్‌వైజర్లు గుజ్జ విజయ, నాగు బండి వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు ఎల్లమ్మ, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి కృష్ణకుమారి, ఈసీ తిరుపతయ్య, టీఏ చాంద్‌మల్, ఎఫ్ఏలు సరిత, వీరభద్రం,ఆశా కార్యకర్తలు బుజ్జి, స్వరూప, శిరోమణి, సరోజ, రామిశెట్టి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొమరారం మండలాన్ని పోరాడి సాధించుకుందాం

ఇల్లెందు, ప్రభాతవార్త : కొమరారంను మండలంగా ప్రకటించాలని చేస్తున్న దీక్షలు గురువారానికి 23 రోజులకు చేరింది. ఈదీక్షలకు సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా సంఘీభావం తెలిపారు. ఎలుగు శాంతారావు అధ్యక్షత వహించగా, దీక్షల్లో భూక్య పద్మ, బానోతు ద్వాలి, బానోత్ హచ్చి, దరావత్ సుశీల, గుగులోత్ చిలకమ్మ, బానోత్ భాగ్యమ్మ, వాంకుడోత్ కంసేలి, దారావత్ వాలి, దారావత్ లావణ్యలు దీక్షలో కూర్చున్నారు. రాగి జయలక్ష్మి, రాగి విజయ, చిట్టిమల్ల సలోమి, వజ్జ రుకునాదేవి, సోమరాతి గౌరమ్మ, ఎలిమిశెట్టి కౌసల్య, గుగులోతు కమల, కాంపాటి సువార్త, మోడెం పద్మ, వాంకుడోత్ లోఖ్మ, కుంబోజు మాధురి, ఎన్ఆర్ఈజీఎస్ టీఏ శ్రీరామ్, ఎఫ్ఏ గుర్రం వెంకన్న, దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేశారు.




## వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు మున్సిపాలిటీలోని 14,15,16 వార్డుల్లో ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ గురువారం విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని 24 వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల్ని పరిశీలించి పరిస్కరించేందుకు శ్రీకారం చుట్టిన విషయం విధితమే. వార్డుల్లోకి వెళ్లి ప్రజలు తెలిపే సమస్యల్ని విని కొన్ని అప్పటికప్పుడే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. సమస్య ఏదైనా సమస్యను పరిష్కరించే దిశగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రూ.25 కోట్లతో పాటు, పురపాలక శాఖా మంత్రి కేటీఆర్ ప్రకటించిన రూ.14 కోట్లతో పట్టణ అభివృద్ధికి పనులు చేపట్టేందుకు ప్రతి వార్డుకు రూ.50 లక్షలు కేటాయించి వాటిలో ఏఏ పనులు కావాలో స్వయంగా తెలుసుకుంటున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, కౌన్సిలర్లు నాగలక్ష్మి, జేకే శ్రీనివాస్, కమీషనర్ అంకుషావలి, డీఈ రచ్చ రామకృష్ణ, ఏఈ శంకర్, శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ రాధాకృష్ణ, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమావేశం



ఇల్లెందు, ప్రభాతవార్త : మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఇల్లెందు ఏరియా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి కోరారు. గురువారం ఇల్లెందు పట్టణంలోని వైసీఓఏ క్లబ్‌లో మహిళా దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అదే రోజు స్థాని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. సీఆర్ క్లబ్‌లో నిర్వహించే వేడులలో సేవా సభ్యులు, సేవాసమితి ద్వారా శిక్షణ పొందుతున్న మహిళలు, శిక్షకులు, సింగరేణి మహిళా ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సింగరేణి మహిళా ఉద్యోగులకు, సేవా సభ్యులకు ఆటల పోటీలు నిర్వహించి, అదే రోజు బహుమతులు ప్రధానం చేయాలని నిర్ణయించారు. మహిళలతో చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనీయర్ పర్సనల్ ఆఫీసర్లు జి.శ్రీహరి, కె.సాయిస్వరూప్, సేవా సెక్రటరీ కె.విజయ, ఎల్.సులక్షణా, సేవా సమితి సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

టేకులపల్లి, ప్రభాతవార్త: మండలంలోని చుక్కాలబోడు గ్రామ పంచాయతీలో అంతర్గత రోడ్ల నిర్మాణంకు జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య ప్రారంభించారు.సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూక్య గంగా, ఉప సర్పంచ్ భూక్య లక్ష్మి, వార్డు సభ్యులు జగపతిబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు దళ్‌సింగ్‌నాయక్,నాయకులు మోకాళ్ల పోశాలు, భూక్య సర్దార్, రావూరి సతీష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు పంపిణీ



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):**
స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సూచనల మేరకు క్రీడాకారులకు గురువారం వాలీబాల్ కిట్లన పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని పేరాయిగూడెం, మారుతీనగర్ కాలనీ, గుర్రాలచెరువు, మద్దిరావమ్మగుడిసెంటర్లలో గల క్రీడాకారులకు స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి చేతుల మీదుగా 5 వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ యువత అన్ని రంగాలతో పాటు క్రీడా రంగంలో కూడా రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే మెచ్చా ఈ వాలీబాల్ కిట్లను అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, కలపాల దుర్గయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, చిప్పనపల్లి బజారయ్య, నార్లపాటి రాములు, వెంకటేశ్వరావు, శ్రీను, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నిరంగాల్లో తెలంగాణ అభివృద్ధి



**జఫర్‌గఢ్, ఫిబ్రవరి23(ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని రఘునాథపల్లి, తిడుగు, తిమ్మంపేట, తమ్మడపల్లి జి, జఫర్‌గఢ్ గ్రామాలలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు, సీడీఎఫ్‌నిధులు రూ.3.50కోట్లతో సీసీరోడ్లు, గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామాల అభివృద్ధికి అధికప్రాధాన్యత ఇస్తూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు పరచని సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నది తెలంగాణ రాష్ట్రంఒక్కటేనని అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి దేశప్రజలు తెలంగాణ వైపు చూస్తున్నారని అన్నారు. ఏ రంగంలో చూసినా రాష్ట్రమే ముందు వరుసలో ఉన్నదని, కావాలనే కేంద్ర ప్రభుత్వం అభివృద్ధిని అడ్డుకుంటున్నదని అన్నారు. ఒకేరోజు అన్ని గ్రామాల్లో సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం పండుగ వాతావరణం నెలకొందని, ఇంతవరకు ఏ ప్రభుత్వం ఇంతపెద్ద కార్యక్రమాన్ని చేపట్టలేదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, పార్టీ మండల అధ్యక్షుడు జెపాల్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు మహేందర్‌రెడ్డి, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు శంకర్, సర్పంచ్‌లు బొమ్మినేని శ్రీదేవి, మంద మల్లేశ్, అశోక్, బల్లెపు వెంకట నరసింగరావు, కుమార్, ఎంపీటీసీలు జ్యోతి, రజిత, యాకయ్య, స్రవంతి, మొగిలి, కోఆప్షన్ నజీర్, మార్కెట్ డైరెక్టర్ వరుణ్‌రాజ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్‌రాజు పాల్గొన్నారు.

# ఎల్లప్పుడు ప్రజల వెంటే కాంగ్రెస్‌పార్టీ

**-దేశ సంపద ఆదాని కుటుంబానికి అంకితం**

**-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందిర**



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి23(ప్రభాతవార్త :**
దేశసంపదను మొత్తం ఆదాని కుటుంబానికి ప్రధాని మోడీ ధారాదత్తం చేస్తున్నాడని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌ఛార్జి సింగపురం ఇందిర విమర్శించారు. గురువారం ఆమె మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, నింగినంటుతున్న నిత్యావసర ధరలు, పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాడుతున్న భారత ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పార్టీగా క్రోని క్యాపిటలిస్టులకు నిధులకోసం ప్రభుత్వ ఖజానాను బహిరంగంగా కొల్లగొట్టిన మొత్తాన్ని పీఎం లింక్డ్ ఆదాని మెగా స్కామ్ గురించి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ కుంభకోణాన్ని రాహుల్‌గాంధీ, కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలు పార్లమెంట్‌లో మాట్లాడిన అంశాలను చర్చకు రానీయకుండా బీజేపీ ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. దేశ ఆస్తులపై కొంతమంది మాత్రమే గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఆరోపించారు. అందులో ప్రపంచ ధనికుల జాబితాలో ఆదాని 609వస్థానంలో ఉన్నటువంటి వారు 2వ స్థానానికి రావడమే అందుకు ఉదాహరణ అన్నారు. ఆదాని ఆస్తులకుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు భయపడుతుందని ప్రశ్నించారు. మోడీ మిత్రుడైన ఆదాని ప్రపంచ వ్యాప్తంగా సెల్‌కంపెనీలు ఏర్పాటుచేసి షేర్ల కుంభకోణం చేశారని మండిపడ్డారు. ఎల్ఐసీలు, ఎస్‌బీఐలు కుప్పకూలాయని, విమానాశ్రయాలు, ఓడరేవులు, రక్షణ విభాగం, విద్యుత్ రంగాల్లో ఆదానికి అనుభవంలేకున్నా లక్షలకోట్ల కాంట్రాక్టులు మోడీ ప్రభుత్వం అప్పగించిందని తెలిపారు. ఈవిషయాలపై అడిగితే కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని, వెంటనే సీబీఐ, ఎస్‌బీ సంస్థలతో విచారణ జరిపించాలని ఆమె డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో అదినాయకత్వం పిలుపుమేరకు దేశవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**బచ్చన్నపేట, ఫిబ్రవరి23 (ప్రభాతవార్త :**
మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఉమ్మడి వరంగల్‌జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు బుస్సా మల్లేశం, జడ్పీటీసీ గిరబోయిన భాగ్యలక్ష్మీ అంజయ్య అన్నారు. మండలకేంద్రంలోని గ్రామశివారులోని గుడిచెరువులో గురువారం గ్రామ ముదిరాజ్ మత్స్య కార్మికులకు వృత్తినైపుణ్య పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా మత్స్యశాఖ జిల్లా అధికారి బి.నాగులు తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని ఇటుకాలపల్లి, మన్‌సాన్‌పల్లి, బచ్చన్నపేట గ్రామాలకు చెందిన 55మంది ముదిరాజ్‌లకు చెందిన మత్స్యకార్మికులకు వృత్తినైపుణ్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలలో నైపుణ్యం ప్రదర్శించిన వారికి మత్స్యపారిశ్రామిక సహకార సొసైటీలో సభ్యులుగా చేరుస్తామని ఏడీ తెలిపారు. పరీక్షలలో నెగ్గని వారికి మరోసారి అవకాశం ఉంటుందని తెలిపారు. చేపల వృత్తిపై ఆధారపడిన ముదిరాజ్‌కుటుంబాలకు ప్రతీ ఒక్కరికి సభ్యత్వం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. చెరువు శిఖం ఉండి సభ్యత్వాలకు అవకాశం ఉంటే వెంటనే వృత్తినైపుణ్య పరీక్షలు నిర్వహించి మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీలో సభ్యులు చేర్చాలని కోరారు.

## కొండ లక్ష్మణ్‌బాపూజీ రాష్ట్ర అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ టౌన్, ఫిబ్రవరి23 (ప్రభాతవార్త :**
జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులకు కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డునకు ఉత్సాహవంతులైన జనగామ జిల్లాలోని చేనేత కళాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత జౌళిశాఖ కార్యాలయ అధికారి తెలిపారు. ఈ అవార్డులు చేనేత కళాకారులకు, చేనేత డిజైనర్లకు, వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వడం జరుగుతుందని, అవార్డు గ్రహీతలకు రూ.25వేల నగదు, చేనేత శాలువ, మెమెంటో, మెరిట్ సర్టిఫికెట్‌తో సత్కరించబడుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు అర్హత వివరాలు... చేనేత కళాకారులు 30సంవత్సరాల పైబడి వయసు కలిగి చేనేత రంగంలో పదిసంవత్సరాలు తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలని, చేనేత డిజైనర్లు 25సంవత్సరాల పైబడిన వారు చేనేత డిజైన్స్ రంగంలో ఐదుసంవత్సరాలకు తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలన్నారు. పై అర్హతలు కలిగిన ఔత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారం పూర్తిచేసి చేనేత, జౌళిశాఖ జనగామ వారి కార్యాలయంలో ఏప్రిల్ 15,2023లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.




## పాఠశాలకు పలు వస్తువుల వితరణ



**అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని జమ్మిగూడెం ఎంపియుపిఎస్ పాఠశాలకు భీమునిగూడెం(మద్దికొండ) గ్రామానికి చెందిన అడ్వకేట్ కొరారు పాండు



రంగారావు విద్యార్థులకు ఉపయోగ పడేలా పలు వస్తువులను వితరణగా అందజేశారు. పిల్లల ఆటవస్తువులైన జారుడుబల్ల, ఊయల, రంగుల రాట్నం, పరిశుభ్రమైన నీటి కోసం నీటి శుద్ది యంత్రంను ఏర్పాటు చేశారు. కాగా వీటిని గురువారం పాఠశాలలో అందజేశారు. పిల్లలకు ఉపయోగ పడే వస్తువులను ఏర్పాటు చేసినందుకు గాను పాఠశాల యాజమాన్యం ఆయనకు ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కాకా విజయలక్ష్మి, ఉపాధ్యాయులు మెచ్చా రమాదేవి, మొడియం వీరాబాబు, ఉండాడి నాగేశ్వరావు, కొర్రి వెంకటేష్, ఆంగోతు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన జెడ్పీటిసి



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ప్రత్యేక చొరవతో ఎన్ఆర్ఇజిఎస్ పథకం నిధుల నుండి మంజూరి కాబడిన సిసి రోడ్డు నిర్మాణానికి జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి భూమిపూజ చేసి పనులు ప్రారంభింప చేశారు. రూ.5లక్షల నిధులతో చేపట్టిన ఈ సిసి రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ నిర్మల పుల్లారావు, నులకాని శ్రీనివాస్, చందా లక్ష్మి నర్సయ్య, కాటూరి చిలకయ్య, తుంగ వెంకటేష్, ఆలవాల సత్తియ్య తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్ళి యువకుడు మృతి

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):**
చేపల వేటకు వెళ్ళి యువకుడు మరణించిన సంఘటన గురువారం మండలంలోని నారాయణపురం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన యడ్లపల్లి నితిన్(15) ఇందిరాసాగర్ కోలో చేపల వేటకు వెళ్ళడం జరిగింది. అయితే అతనికి మూర్చ రావడంతో అక్కడే ఉన్న నూతిలో పడి మృతిచెందాడు. బాలుడి మృతితో గ్రామంలో విషాదం అలముకుంది.

# పార్టీ ఆదేశిస్తే వైరా బరిలో నిలబడతా: మాజీ ఎమ్మెల్యే చంద్రావతి

### -అందరూ కలసి పనిచేయాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23*

పార్టీ ఆదేశిస్తే వైరా నియోజకవర్గ బరిలో నిలబడతానని మాజీ ఎంఎల్ఏ బానోతు చంద్రావతి ఆశాభావం వ్యక్తం చేసారు. కారేపల్లిలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగానే నడుచు కుంటూ నియోజకవర్గంలో పార్టీ పటిష్ట తకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ నియోజక వర్గంలో ఎంఎల్ఏ గా పనిచేసిన కాలంలో ఆయా ప్రాంతాల సమస్యలపై అవగాహన ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటిలో ఒకరు లబ్దిదారులుగా ఉన్నారన్నారు. రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నానని మరోమారు ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంఎల్ఏగా పోటీచేసేం దుకు అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో పార్టీ నిర్ణయించిన అభ్యర్ధి ఎవరైనా వారి గెలుపునకు పూర్తి సహకారం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్‌కుటుంబంలో పెద్ద కొడుకుగా వ్యవహరిస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చేస్తున్న కృషిని అభినందిం చారు. 3వ సారి తెలంగాణ రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయం సాధించి బిఆర్ఎస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా అందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ నిర్ణయించిన అభ్యర్ధిని భారీ మెజార్టీతో గెలిపించా ల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండదపు శంకర్‌రావు పాల్గొన్నారు.




## నిర్మలకు చంద్రావతి పరామర్శ




*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23*

సింగరేణి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మలను వైరా మాజీ ఎంఎల్ఏ బానోతు చంద్రావతి గురువారం పరామర్శించారు. ఇటీవల కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా ర్యాలీలో గాయపడి కాలు ఫ్యాక్చర్ అయిన విషయం విదితమే. ఈ విషయం తెలుసుకున్న చంద్రావతి నిర్మలను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వైద్యానికి సంబంధించిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండదపు శంకర్‌రావు, అఖిల్, బావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్ఏ

*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23*



గేటురేలకాయలపల్లి సర్పంచ్ బానోతు సక్రాం బంధువు వివాహ రిసెప్షన్‌కు గురువారం శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనులతో రైతులకు దారి లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎంఎల్ఏ దృష్టికి తీసుకరావడంతో పరిశీలించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు రంగురాళ్లబోడులో విస్తృతంగా పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల గురించి ఆరా తీసి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలుపుతూ పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసారు ఈ కార్యక్రమంలో ఎంపిపి శకుంతల,మండల పార్టీ అధ్యక్షులు ఉమాశంకర్, రావూరి శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ, బి శ్రీనివాస్, తోటకూరి రాంబాబు, అజ్మీర వీరన్న, అడపా పుల్లారావు, శ్రీను, సర్పంచ్‌లు కిషోర్, రమణ, శంకర్, నాయకులు ఉపేందర్, రోశయ్య, నరేష్, రఘు, రాంకిషోర్, రాంబాబు, ముత్యాలరావు, రామారావు, చందర్, టి శ్రీను పాల్గొన్నారు.

## నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు



*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23*

సింగరేణి మండలం రొట్టమాకురేవుకు చెందిన ఏలూరి అన్నపూర్ణమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో గురువారం పార్థివదేహానికి బిఆర్ఎస్‌నే తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రధానకార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ, అజ్మీర వీరన్న, చెరుకూరి వెంకటయ్య, ముక్కా వెంకటేశ్వర్లు, అడ్డగోడ అయిలయ్య, దేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, ఎర్రబెల్లిరఘు, భూక్యా రాంకిషోర్‌నాయక్, తదితరులు ఉన్నారు.

# పాత పంచాయతీ కార్యాలయం ముస్తాబు

*వైరా, ఫిబ్రవరి23,ప్రభాతవార్త:*





వైరా మున్సిపాలిటీ మూడో వార్డులో ఉన్న పాత పంచాయతీ కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు వైరా మున్సిపాల్ కమీషనర్ అనిత జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పాత పంచాయతీ భవనాన్ని రీమోడలింగ్ మరమ్మత్తులు చేయించి నూతన భవనాల తయారు చేయడం పట్ల ప్రజలు, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, పలువురు అనితను అభినందిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా పాత పంచాయతీ భవనం మనుగడకు పనికిరాదు అని వదిలేశారు. అలాంటి భవనాన్ని గుర్తించి దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని కమీషనర్ అనిత పాత భవనానికి మరమ్మత్తు పనులను చేయించారు. ఈ భవనాన్ని వాడుకలోకి తేవడం కోసం అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలతకు స్థానిక శాసనసభ్యులు రాములునాయక్‌కు పాత భవన పరిస్థితి వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత పాత పంచాయతీ భవనాన్ని పరిశీలించి ఈ భవనం మరమ్మత్తులు చేపడితే ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందని శభాష్ అనిత అంటూ పాత భవనం వాడుకలోకి తేవాలని ఆదేశించారు. దీంతో భవనాన్ని సుందరంగా తీర్చిదిదిన మున్సిపాలిటీకి సంబంధించిన పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు గాను, ఇతర ఏదైనా కార్యకలాపాలు అక్కడ నుంచి నడిపేవిధంగా పాత భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ తీర్చిదిద్దిన భవనాన్ని స్థానిక శాసనసభ్యులు రాములునాయక్ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆ భవనంలో కంటి వెలుగు2 కార్యక్రమాన్ని కొనసాగించారు. ఏదీ ఏమైనవనవటికీ ఓ పురాతన భవనాన్ని తీర్చిదిదినద వాడుకలోకి తీసుకురావడం పట్ల కమీషనర్ అనితను మున్సిపాలిటీ ప్రజలు అభినందిస్తున్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు



*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23*

గేటు రేలకాయలపల్లి ఫైల్ తండా గ్రామస్తులు అజ్మీర శంకర్ పద్మా కుమార్తె అఖిల లాల్ బహదూర్ నాయక్‌ల వివాహ వేడుకల్లో గురువారం టిపిసిసి సభ్యులు వైరా నియోజకవర్గ ఇంచార్జి దారావత్ రామ్మూర్తి నాయక్,కాంగ్రెస్‌నేతలు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్ ఎండి ముస్తాఫా, రఫీదా, పిసిసి మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల, పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్. పుల్లయ్య, లెనిన్, బాబూనాయక్, రెడ్డి, తారాచంద,సూర్య, తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా చీమలపాడులో షేర్ వెంకన్న ఉమా దంపతుల కుమారుడు ప్రశాంత వివాహ వేడుకలకు హాజరయ్యారు.

## పలువురికి నివాళులు అర్పించిన మదన్‌లాల్



*వైరా, ఫిబ్రవరి23,ప్రభాతవార్త:*

మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ గురువారం మున్సిపాలిటీ, ముసలిమడుగు గ్రామంలో పలువురికి నివాళులు అర్పించారు.ముసలిమడుగు గ్రామంలో తడికమళ్ళ శివ ఇటీవల కొణిజర్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. గురువారం దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మదన్‌లాల్ నివాళి అర్పించారు. 20వ వార్డులో అనారోగ్యంతో తప్పేట ఏసుదాసు మరణించిన విషయం తెలుసుకున్న మదన్‌లాల్ అక్కడికి వెళ్లి ఏసుదాసు భౌతికఖాయం వదనద పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈయన వెంట చింతనిప్పు కరుణాకర్, కొత్తా వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, నర్వనేని నారాయణ, చింతనిప్పు శ్రీనివాసరావు, యండ్రాతి గోపాలరావు, నల్లబోలు వెంకటరెడ్డి, ఆదూరి ప్రేమ్‌కుమార్, కారుకొండ బోస్, ప్రవీణ్, వల్లెపు రాము తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి



*కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం ముచ్చర్ల, పండితాపురం గ్రామాలలో వివిధ శుభకార్యాలకు, వివాహాలకు ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం హాజరై వధూవరులను ఆశీర్వదించారు.పండితాపురం గ్రామానికి చెందిన దేరంగుల తిరపయ్య, గురవమ్మ దంపతుల కుమార్తె వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించించి పట్టు వస్త్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జీ తుంబూరు దయాకర్‌రెడ్డి, బండి ఉపేందర్,మేకపోతుల మహేష్, మేకల లక్ష్మీనారాయణ యాదవ్, తురక బిక్షం, ధరావత్ లాలు, దండగల కర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** ముచ్చర్ల గ్రామంలోని వరికొల్లు రామకృష్ణ, నాగేంద్ర కుమార్తె నూతన వధువు భవ్యశ్రీ, అజయ్ ప్రధాన మహోత్సవానికి ఎమ్మెల్యే బానోతు హరిప్రియ గురువారం హాజరై వధువు భవ్యశ్రీని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాటోత్ జాయ్ లూసీ, ధనియాకుల హన్మంతరావు, అంతోటి అచ్చయ్య, s న్ తీర్దాల చిదంబరరావు, కొత్త లింగాల ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాస్, ముచ్చర్ల ఎంపీటీసీ కీసర మంజుల, విష్ణువర్ధన్‌రెడ్డి, కామేపల్లి సర్పంచ్ అజ్మీరారాందాస్ నాయక్, ముచ్చర్ల గ్రామ శాఖ అధ్యక్షులు తూము బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి

**- ఎంపి నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**

పెనుబల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పక్షనేత, ఎంపి నామా నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో కోట్ల రూపాయలు నిధులతో సీసీ రోడ్లను, కమ్యూనిటీ హాళ్ళు, నూతన గ్రామపంచాయితీ భవనాలకు గురువారం మండలంలో విస్తృతంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అడవిమల్లేలో సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన అడవిమల్లేల గ్రామపంచాయితీని ఇప్పటికే మూడు కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని రూ. 20 లక్షల నిధులతో మంజూరు చేసిన నూతన గ్రామపంచాయితీ భవనానికి ఎంపి నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణలోనే ఉన్నాయని, ఎన్నికల సమయంలో గ్రామాల్లోకి వచ్చి మాయమాటలు చెప్పే రాజకీయ జిమ్ముక్కులను ప్రజలు నమ్మవద్దని, అభివృద్ధి తెలంగాణ ముఖ్యమంత్రి దూరదృష్టితో ఆలోచించి నిరంతరం గ్రామాల అభివృద్ధి పైనే





దృష్టిసారించారని అన్నారు. ఒకప్పుడు ధాన్యం పండించడంలో ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమ పేరు ప్రఖ్యాతులు సాధించిందని, నేడు తెలంగాణ రాష్ట్రంలో రైతులు రెండు పంటలు పండించి ఎంతో సంతోషంగా ఉంటున్నారని అందుకు కారణం సీఎం కేసీఆర్ అని అన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చుపెడుతున్నామన్నారు. సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుభీమా, వృద్ధాప్య పెన్షన్లు ప్రజలకు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రోగుల మాకు నిధులు మంజూరు చేయించండి అంటూ నా దగ్గరకు వచ్చి స్వతంత్ర్యంగా అడుగుతున్నారంటే ముఖ్యమంత్రి సహాయ నిధిని ఎన్నో మంజూరు చేయించడం వలనే దళారులతో సంబంధం లేకుండా నేరుగా నన్ను కలిసి అడుగుతున్నారని అది కేసీఆర్ ఇచ్చిన ధైర్యం అని అన్నారు. మండలంలోని పాత కారాయిగూడెం, సూరయ్య బంజర్ తండా, అడవిమల్లేల, కోండ్రుపాడు, కోండ్రుపాడు తండా, కొత్త కారాయిగూడెం, పాత కుప్పెనకుంట్ల, మండల పరిధిలోని బయ్యన్నగూడెం గ్రామాల్లో ఎన్ఈఆర్ఈజీఎస్, డిఎంఎఫ్ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ, నూతన గ్రామపంచాయితీ భవనాలను ప్రారంభించారు. అడవిమల్లేలలో డబుల్ బెడ్రూం ఇళ్ళను, ఇళ్ళ పట్టాలను లబ్దిదారులకు అందజేశారు. సూరయ్య బంజర్, అడవిమల్లేల పంచాయితీలలో నూతనంగా రూ. 20 లక్షల నిధులతో పంచాయితీ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. పై గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం కొరకు ఒక్కో కమ్యూనిటీ హాళ్ళకు రూ. 25 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, స్థానిక సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, ఇతర సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.




## వయోవృద్ధులకు అవగాహన సదస్సు




కల్లూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

కల్లూరులో గురువారం వయోవృద్ధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 60 సంవత్సరాల వయోవృద్ధులకు 2007 వయోవృద్ధుల చట్టం ఉపయోగాలు, వృద్ధుల సంరక్షణ మరియు హరితేజ ఇండియా ఉమ్మడి మరియు ఆంధ్రప్రదేశ్ అధికారి శ్యాం కుమార్, సైబర్ నేరాలు, డిజిటల్ లావాదేవీలు ఖాతా భద్రతపై అవగాహన కల్పించారు. వయోవృద్ధుల సహకారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1800 180 1253 అనే నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. 80 కిలోమీటర్ల నుంచి 100 కిలోమీటర్ల లోపల వ్యక్తి చనిపోతే ఎనిమిది గంటల్లోపు అవయవదానం చేయవచ్చని తెలిపారు. వయోవృద్ధులతో పాటు కల్లూరు మండలం నేత్ర అవయమ శరీర దాతల సంఘం మండల అధ్యక్షులు మైలవరపు నగేష్ ఆధ్వర్యంలో జరిగింది.

## శివాలయంలో హుండీ లెక్కింపు

కల్లూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర రోడ్డులో గల శివరాత్రి జాతర సందర్భంగా హుండీ లెక్కింపు గురువారం ఆలయ కమిటి ఆలయ పరిపాలకులు ఆలయ కార్యవర్గ సభ్యులు వారి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. వేలం పాటల ద్వారా వచ్చిన ఆదాయం రూ. 1,56,500లు, అభిషేకముల ద్వారా వచ్చిన ఆదాయం రూ. 1,16,214లు, పాటలపై వచ్చిన ఆదాయం రూ. 22,800, విరాళాల ద్వారా వచ్చిన ఆదాయం రూ. 8,011లు, కట్నముల ద్వారా రూ. 8,189లు, హుండీ ఆదాయం రూ. 1,46,445లు, ఇతరములు రూ. 13,156లు, గత సంవత్సరం ఆదాయం రూ. 4,08,016లు. ఈ సంవత్సరం పెరిగిన ఆదాయం రూ. 58,659లు. ఈ జాతరకు సహకరించిన ఆలయ కమిటీ చైర్మన్, ధర్మకర్తల మండలి, పోలీస్‌లకు, ప్రజలకు పరిపాలకులు ఎస్వీడి ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

# కిష్టారం ఓసీని తనిఖీ చేసిన మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ డైరెక్టర్ తరుణ్

సత్తుపల్లి, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలం, కిష్టారం ఓపెన్ కాస్టు మైన్‌ను డైరెక్టర్ ఆఫ్ ఎన్విరాన్మెంట్ మరియు ఫారెస్టు అండ్ క్లైమేట్ చేంజ్ హైదరాబాదు కత్తుల తరుణ్ గురువారం సందర్శించారు. అనంతరం గనిలో అధికారులు మలు చేస్తున్నటువంటి పర్యావరణ పరిరక్షణకు వన్య ప్రాణుల జాతుల యొక్క పరిరక్షణ మరియు చెట్ల పెంపకం, ఆర్ అండ్ ఆర్ సెటర్ తదితర వాటిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్, జెబిఎల్ గణపతిలు డైరెక్టర్ తరుణ్‌కు స్వాగతం పలికారు. ఎన్విరాన్మెంటల్ కండిషన్స్ ఫారెస్టు కండీషన్స్ మరియు ఎన్జీటి కేస్ కంపెనీకి అనుకూలంగా వచ్చిన దృష్ట్యా కిష్టారం ఓసీలో పర్యావరణంపై తీసుకుంటున్న జాగ్రత్తలను తనిఖీ చేశారు. అనంతరం కిష్టారం ఓసీలో మరియు చుట్టుక్కల ప్రాంతంలో





ఉన్నటువంటి వన్యప్రాణుల జాతుల యొక్క పోస్టర్స్‌ను విడుదల చేయడం జరిగింది. అనంతరం కిష్టర ఓసీ యొక్క పర్యావరణ అనుమతుల ప్రకారం ప్రతి నిబంధనను ముఖ్యంగా ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ స్టేషన్, ఈటిపి విండ్ బారియర్స్ గ్లారిండ్ డ్రయిన్స్, డేక్ డ్రయిన్స్, సెటిలింగ్, సౌండ్ టాప్‌సాయిలన నిల్వ విధానం మరియు చెట్ల పెంపకం, ఆర్ ఆర్ సెంటర్ చెరుకుపల్లిని స్వయంగా పరిశీలించి సూచనలు సలహాలు ఇచ్చారు. పర్యావరణ పరంగా ఎన్విరాన్మెంట్ నిబంధనలన్నీ అమలవుతున్నట్లు గమనించారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు, ఏరియా సివిల్ అధికారి ఎంవి. నర్సింహారావు, ఏరియా అధికారి సూర్యనారాయణ, ప్రాజెక్టు ఇంజనీర్ రమణారావు, మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు, డిజిఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ తోట సత్యనారాయణ, వన్య ప్రాణి రక్షణ సలహాదరుడు లాయర్ దీపల్, సంక్షేమ అధికారి సంధీప్, కార్పొరేట్ అధికారులు మోహన్, రవి కుమార్ మరియు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఫెండింగ్ రికవరీలు క్లియర్ చేయండి

సత్తుపల్లి, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:

సత్తుపల్లి స్త్రీ శక్తి భవనంలో కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు నాలుగు మండలాల ఐకేపీ సిబ్బందితో పిఎంఎఫ్ ఎంఇ,బిఎల్,శ్రీనిధి,సిఐఎఫ్, ఎన్పిఎ రికవరీలో భాగంగా టార్గెట్ అచీవ్మెంట్స్ పై డిపిఎం శ్రీనివాస్ గురువారం రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. డిపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ





ఈనెలాఖరులోగా తీసుకున్న రుణాలను రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఏపిఎం లు రామారావు, సుబ్బారావు, శ్రీనివాస రావు, డిఎంజి జనార్ధన్‌రావు, మేనేజర్ చంటి, కుసుమ, సీసీలు వెంకట్రావమ్మ, వెంకయ్య, రామారావు, కృష్ణయ్య, ప్రసాద్, షబ్బీర్, రామకృష్ణ, వీవోఏలు హాజరైనారు.

## ఆటో స్టార్టర్లను తొలగించండి



తల్లాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

వ్యవసాయ విద్యుత్ మోటార్లకు ఉన్నటువంటి ఆటో స్టార్టర్లను తొలగించి విద్యుత్, నీటిని ఆదా చేయటంలో విద్యుత్ శాఖకు సహకరించాలని ఎఈఈ రాజేష్ విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లను అమర్చడం ద్వారా మీ ట్రాన్స్‌ఫార్మర్‌పై లోడ్ తగ్గుతుందని, దీంతో మీ ట్రాన్స్‌ఫార్మర్ తరచుగా ఫ్యూజ్ ఊడిపోవుట, కాలిపోవుట లాంటివి జరగవని తెలిపారు. విద్యుత్, నీటి పొదుపు మన అందరి సామాజిక బాధ్యత అని, ఒక్క యూనిట్ విద్యుత్‌ని ఆదా చేస్తే ఒక్క యూనిట్ విద్యుత్ ఉత్పత్తి చేసినట్లేనని అన్నారు.

# డా. మట్టా దయానందన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి తుమ్మల

సత్తుపల్లి, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:

ప్రముఖ వైద్యులు,, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కుటుంబాన్ని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మట్టా దయానంద్‌ను గురువారం ఆయన స్వగృహంలో కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని దయానంద్ సతీమణి డాక్టర్ రాఘమయిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల వెంట పలువురు నాయకులు ఉన్నారు.



## పురుగుల మందే శరణ్యం అంటున్న హైదర్‌సాయిపేట నివాస బాధితులు





తిరుమలాయపాలెం, ప్రభాతవార్త : సుమారు 40 సంవత్సరాల క్రితం నిరుపేదలకు అప్పటి ప్రభుత్వం ఇళ్లస్థలాలు కేటాయించగా అట్టి ఇళ్ల స్థలాలకు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన 58 ప్రభుత్వ భూముల్లో గృహాలు నిర్మించుకున్న వారికి పట్టాలు ఇచ్చేందుకు తీసుకువచ్చిన జీవో ఇప్పుడు కొందరు పేదల పాలిట శాపాలుగా మారుతుంది పట్టణాలకు జాతీయ రహదారుల వెంబడి ఉన్న ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన కోట్ల రూపాయలు విలువ చేసే స్థలాలకు 58 59 జీవో చెల్లుబాటు అవుతుంది కాని నిరుపేదలకు కాదు అని వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ప్రభుత్వ ఇండ్ల స్థలం కేటాయించగా అట్టి స్థలానికి ఇంటిహక్కు పత్రం పొందినందుకు కొందరు రెవెన్యూ అధికారులు నిరుపేదలను పూర్తి సమాచారం తెలియకుండా ఫ్రీగా ఇంటి స్థలం పట్ట వస్తుందని చెప్పగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగా ఇంటి స్థలానికి రెవెన్యూ అధికారులు కేటాయించిన ఇండ్లలో 120 గజాల కంటే ఎక్కువ ఉన్న ఇంటి స్థలానికి గజానికి 1700 చొప్పున చెల్లించాలని అధికారులు చెప్పగా పేద ప్రజలు భయపడిపోతున్నారు. ఇల్లు ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకుంటారని మనోవేదనకు గురవుతున్నారు 120 గజాల కంటే ఎక్కువ ఉన్న స్థలానికి డబ్బులు చెల్లించాలని చెప్పగా ఫ్రీగా ఇంటి పట్టా పొందచ్చని చెప్పేనే ఆన్లైన్లో దరఖాసు చేసుకున్నామని వార్త రిపోర్టర్ తో బాధితులు మొరపెట్టుకున్నారు. మండల పరిధిలోని హైదర్ సాయిపేట దమ్మాయిగూడెం సుబ్లేడు కాకరవాయి బచ్చోడు పలు గ్రామాల్లో సుమారు 60 మంది నిరుపేదలు ఇంటి స్థల అక్కు పత్రాల కోసం ఆన్లైన్లో అప్లై చేయాగా అధికారులు 120 గజాల కంటే ఎక్కువ ఉన్న ఇంటి స్థలానికి డబ్బులు చెల్లించమని అంటున్నారన్నారు. ప్రతి రోజు కాయ కష్టం చేసుకుని జీవనం సాగిస్తున్న నిరుపేదలు లక్షల రూపాయలు చెల్లించవాలంటే మాకు పురుగుల మందే శరణ్యం అంటూ బాధితులు మనోవేదన గురవుతున్నారు. వారికి వెంటనే ప్రభుత్వం వారు ఫ్రీగా ఇంటి స్థలాలకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి



గార్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త: సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, రైతుసంఘం జిల్లా నాయకులు భాగం లోకేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నష్టపరిహారం చెల్లించేందుకు కృషి చేయాలని జిల్లా కేంద్రంలో సిపిఎం కార్యాలయంలో సిపిఎం రాష్ట్రకార్యదర్శి, ఖమ్మం మాజీపార్లమెంటు సభ్యులు తమ్మినేని వీరభద్రంకు తెలంగాణ రైతుసంఘం ఆద్వర్యంలో బాధితరైతులతో కలిసి వినతిపత్రం అందించి కోరారు. మండల పరిధి పుల్లూరు, బుద్దారం, డోర్నకల్ ప్రాంతాల సన్న,చిన్నకారు రైతులు కాలువ నిర్మాణం కోసం గత మూడు సంవత్సరాల క్రితం సాగుచేసుకుంటున్న భూములు ఇవ్వడం జరిగిందని, వాటికి సంబందిత నష్టపరిహారం చెల్లిస్తామని హామీఇచ్చి నేటి వరకు చెల్లించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. భూములను సాగుచేసుకోవడానికి కూడ అవకాశం లేకుండా పోయిందని, అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నామని, నష్టపరిహారం చెల్లిస్తే అప్పులు తీర్చుకోవచ్చని మూడు యేండ్లనుండి ఎదురుచూస్తున్నామని, అధికారులకు, మంత్రులకు, జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతిపత్రాలు అందించి విన్నవించుకున్నా ప్రభుత్వంలో చలనం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నష్టపరిహారం చెల్లించే విధంగా కృషిచేసి బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్రనాయకులు శెట్టి వెంకన్న, గునగంటి రాజన్న, భూక్య సంధ్య, వాంకుడోత్ మోహన్, గుగులోత్ వశ్య, ఇస్లావత్‌రాము,

## పంచాయతీ పరిషత్ ఇన్‌చార్జ్‌గా ఎంఏ జలీల్



గార్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త: ఏపి రాష్ట్రపంచాయితీ పరిషత్ ఇన్‌చార్జ్‌గా మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఎంఏ జలీల్‌ను నియమించడం జరిగింది. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఆల్‌ఇండియా పంచాయితీ పరిషత్ ఫౌండర్ బలవంతరాయ్ మెహత జయంత్యి సందర్బంగా ఈనెల19న డిల్లీలో ఆల్‌ఇండియా పంచాయితీ పరిషత్ జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించగా అఖిల భారతపంచాయితీ పరిషత్ అద్యక్షులు, మాజీకేంద్ర హోంమంత్రి సుభోదకాంత్ సహాయ్ అద్యక్షతన, ఆదేశాల మేరకు నియమించి నియామక పత్రాన్ని అందించారన్నారు. మెహత ఆశయాల సాధన కోసం, ఆంధ్రప్రదేశ్‌లోని పంచాయితీ పరిషత్‌ల అభివృద్దికి కృషి చేస్తామని అందుకు అందరి సహకారం అందించాలని కోరారు. నియామకం చేసినందుకు, అందుకు సహకరించిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## న్యూట్రీ గార్డెన్ మొక్కల పెంపకం

గార్ల, ఫిబ్రవరి23 ప్రభాతవార్త:



గర్భిణీస్త్రీలు, బాలింతలు, పిల్లలకు పోషకాహారం అందించాలని అంగన్‌వాడి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధి పుల్లూరు పంచాయితీ సూర్యతండాలోని అంగన్‌వాడీ సెంటర్‌లో అంగన్‌వాడీ టీచర్ నేతకాని ఎమ్మెల్య న్యూట్రీ గార్డెన్ మొక్కలు నాటారు. సెంటర్‌లో న్యూట్రీగార్డెన్ ఆకుకూరలు, కూరగాయల మొక్కలు నాటి మాట్లాడుతు మార్కెట్‌లో లభించే ఆకుకూరలు, కూరగాయలు వివిధ రకాల పెస్టిసైడ్ మందులతో పండించడం జరుగుతుందని, అంగన్‌వాడి సెంటర్ ద్వారా స్వచ్చమైన పోషకహారం విలువలున్న ఆహారం అందించాలనే సెంటర్‌లో న్యూట్రీగార్డెన్ మొక్కలు నాటడం జరిగిందన్నారు. దీంతో స్వచ్చమైన ఆకుకూరలు, కూరగాయలు అందుతాయని ఆరోగ్యపరంగా మేలు జరుగుతాయన్నారు.

## కట్టూరులో కంటివెలుగు శిబిరం

బచ్చన్నపేట, ఫిబ్రవరి23 ప్రభాతవార్త : కంటివెలుగు కార్యక్రమాన్ని గురువారం కట్టూరు హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంను సర్పంచ్ ముశిని సునితరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒరుగంటి శ్రీనివాస్, పార్టీ నాయకులు బావండ్ల కృష్ణంరాజు, గ్రామశాఖ అధ్యక్షులు ముశిని శ్రీశైలం, నాయకులు విదేయ్, రవి, అయ్యాలం, భానుచందార్ తదితరులు పాల్గొన్నారు.




## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: కంటి వెలుగు శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి వజ్జ రమ్య వెల్లడించారు. గురువారం మండ్రాజుపల్లి గ్రామం లోని రైతు వేదిక నందు వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరంను ఆమె ప్రారంభించారు. రమ్య మాట్లాడుతూ పేద ప్రజల కంటి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు శిభిరాలను ఏర్పాటు చేసిందని ఆమె చెప్పారు. కంటి వెలుగు శిభిరాలకు కంటి రోగ సంభందమైన సమస్యలు ఉన్న ప్రజలు వెళ్ళి వైద్యులకు చూపించుకుని కళ్ళ జోళ్ళను పొందాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మండ్రాజుపల్లి గ్రామ సర్పంచ్ నెల్లూరి అనురాధ, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్ఎస్ నాయకుడు వజ్జ శ్రీనివాసరావు, కంటి వెలుగు శిభిరం డాక్టర్ రాధాకృష్ణ, పిహెచ్ఎన్ వాణి, హెచ్ఇవో గోపికృష్ణ, బేబీరాణి, వార్డు మెంబర్ తోళ్ళ బుచ్చాలు, కార్యదర్శి రజిత, ఏఎన్ఎంలు, ఆశవర్కర్ల పాల్గొన్నారు.

## సంత్ గాడ్గేబాబా ఆశయాల సాధన కోసం కృషి చేయాలి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: సంత్ గాడ్గేబాబా ఆశయాల సాధన కోసం కృషి చేయాలని బిసిడిఎఫ్ జిల్లా కార్యదర్శి పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. గురువారం కొత్తకొత్తూరు గ్రామం నందు బిసిడిఎఫ్ ఆధ్వర్యంలో సంత్ గాడ్గేబాబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత సంత్ గాడ్గేబాబా చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమాజంలో ప్రజల మధ్య అసమానతలను అరికట్టాలని, అస్పృశ్యత అంటరానితనంను రూపుమాపాలని ఆయన చెప్పారు. మహారాష్ట్ర లోని అమరావతిలో జన్మించిన సంత్ గాడ్గేబాబా సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై ప్రజలను చైతన్యవంతం చేసారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసిడిఎఫ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ దేవరశెట్టి రాము, మండగల కన్వీనర్ తోగటి నాగవాణీ, నాయకులు రామవరపు నాగరాజు, పసుపులేటి శివ, పొనుగోటి ఉదయ్‌కుమార్, దంతాల శ్రీను, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై కళాజాత విజయవంతం



నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: సమాజంలో ఎయిడ్స్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం కళాకారుడు కాంపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కళాకారులు గురువారం నేలకొండపల్లి నందు కళాజాత విజయవంతంగా నిర్వహించారు. ఎయిడ్స్ పై పాటలు పాడుతూ కళాకారులుప్రజలను చైతన్యపర్చారు. ఈ కార్యక్రమంలో పల్లెసుద్దుల శ్రీను, కళాకారులు టి.నాగేశ్వరరావు, ప్రేమకుమారి, మేడా జ్వాల, లింక్ వర్కర్ సౌజన్య, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గుమ్మంలో..

# ముగ్ధ మనోహారం




## 'ముగ్ధ' షాపింగ్‌మాల్‌ను ప్రారంభించిన ప్రముఖ సినీనటి హనీరోజ్



**ఖమ్మం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ప్రముక ఫ్యాషన్ డిజైనర్ శశి వంగపల్లికి చెందిన 'ముగ్ధ' షాపింగ్‌మాల్‌ను ప్రమయుఖ సినీ నటి హనీరోజ్ అట్టహాసంగా గురువారం ప్రారంభించారు. ఖమ్మం నగరంలోని మమతా రోడ్డులో దేవాలయాన్ని పోలిన అద్భుతమైన షోరూం నిర్మాణం అలివలు మెచ్చేలా ప్రత్యేక పట్టు చీరల షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభమైంది. 4రాష్ట్రాల్లో 23బ్రాంచాలతో విరాజిల్లుతున్న పట్టుచీరల వస్త్ర ప్రపంచం 24వ బ్రాంచ్ ఖమ్మంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. 2



తెలుగు రాష్ట్రాలలో ప్రఖ్యాతిగాంచిన ఫ్యాషన్ డిజైనర్, యంగ్ అండ్ డైనమిక్ ఎంట్రపెన్యూర్‌గా పెరుగాంచిన శశి వంగపల్లికి చెందిన 'ముగ్ధ' షాపింగ్ మాల్ పట్టు చీరల షోరూం ఖమ్మం గుమ్మంలో అట్టహాసంగా ప్రారంభం కావడం విశేషం.



వినూత్న రీతిలో అచ్చం దేవాలయాన్ని తలపించేలా రూపుదిద్దుకున్న ముగ్ధ షాపింగ్‌మాల్ ఖమ్మం పట్టణ ప్రజలను మంత్ర ముగ్దులను చేస్తోంది. శశివంగవల్లితో పాటుగా ప్రముఖ సినీ నటి హనీరోజ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా సినీ నటి హనీరోజ్ మాట్లాడుతూ.... 24వ బ్రాంచ్ ముగ్ధ షాపింగ్ మాల్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని, మహిళల మనసు దోచే వస్త్రాల అత్యంత తక్కువ ధరల్లో లభించడం విశేషమన్నారు. మహిళల అభిరుచులకు అనుగుణంగా వేలాది రకాల డిజైనర్లతో రూపొందించిన వస్త్రాలు ఖమ్మం ప్రజల ముంగిటకు రావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం షాపింగ్ మాల్ నిర్వాహకురాలు ప్రముఖ ఫాషన్ డిజైనర్ శశి వంగపల్లి మాట్లాడుతూ.... 4రాష్ట్రాల్లో వ్యాప్తి చెంది 24వ బ్రాంచ్‌ను ఖమ్మంలో ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, మహిళా మణుల అభిరుచులకు అనుగుణంగా ఈ షోరూంను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. వీర సింహారెడ్డి సినిమా హీరోయిన హనీరోజ్‌ని చూసేందుకు ప్రజలు భారీగా తరలిరావడంతో షాపింగ్ మాలన పరిసర ప్రాంతాలు జన సందోహంగా మారింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మంత్రి పువ్వాడ వ్యక్తిగత సహాయకులు చిరుమా మిళ్ళ రవికిరాన్, స్దానిక కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగా విధులు నిర్వర్తించాలి



## జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ, విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐడీఓసీలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఫైళ్ళ నిర్వహణ, పాత రికార్డులపై చర్యలు, ఈ ఆఫీస్, పాత కార్యాలయాల ఖాళీ, కార్యాలయాల భవన సముదాయ నిర్వహణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అధికారులు, సిబ్బంది సమయపాలన చేయాలని, కార్యాలయానికి వచ్చిన తర్వాత మధ్యాహ్న భోజనం ఇతరత్రా అని కార్యాలయం విడిచి వెళ్ళుట చేయరాదని అన్నారు. జిల్లా అధికారులు, వారి వారి సిబ్బందితో సమావేశమై ఈ విషయమై సిబ్బందికి సూచనలు చేయాలని, అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని ఆయన తెలిపారు. అనంతరం కార్యాలయ ఫైళ్ళ నిర్వహణ ఈ ఆఫీస్ ద్వారా చేపట్టాలని, కాగిత రహిత ఫైళ్ళతో భద్రతనే కాక, రికార్డు మార్పు చేయడానికి ఆస్కారం ఉండదని ఆయన అన్నారు. కొన్ని శాఖల వారు కలెక్టరేట్‌కి సమర్పించే ఫైళ్ళు ఈ ఆఫీస్ ద్వారా మిగతా ఫైళ్ళు మాన్యువల్‌గా నిర్వహిస్తున్నారని, ఇలా కాక, అన్ని ఫైళ్ళు ఈ ఆఫీస్ ద్వారానే చేపట్టలని ఆయన తెలిపారు. పాత ఫైళ్ళ నిర్వహణ విషయంలో ఫైళ్ళ విషయాన్ని బట్టి ఎల్డిస్, డీడీస్, ఆర్డిస్‌గా విభజించి సమయానుసారం భద్రత, ఖండనంనకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. స్వంత భవనాలు కలిగిన కార్యాలయాలు, ఐడీఓసీకి తరలిన నేపధ్యంలో వారి పాత భవనాలు, ఇతర కార్యాలయాలకు కేటాయింపు చేసినందునందున ఆయా కార్యాలయాల్లో, పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలన్నారు. అంతకు ముందు కలెక్టర్ కలెక్టరేట్ లోని వివిధ విభాగాల పర్యవేక్షకులు,సిబ్బందితో సమావేశమై విభాగాల వారీగా రన్నింగ్ ఫైళ్ళు, రికార్డు రూంలో భద్రపరచిన ఫైళ్ళ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాల విభజనకు పూర్వం ఉన్న ఫైళ్ళు, జిల్లాల విభజన జరిగినందున ఏ జిల్లాకు సంబంధించిన ఫైళ్ళను ఆయా జిల్లాలకు పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. మంచి భవనం, కంప్యూటర్లు, సదుపాయాలు కల్పించినందున విధులు మెరుగ్గా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్ మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారిణి, ఆర్ శిరీష, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ వివిధ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవాన్ని రూ.5వేలకు కొనలేరు

**పినపాక నియోజకవర్గం చైతన్య కలిగింది**

**ఎవరిని ఓడించాలో ఎవరిని గెలిపించాలో ఓటర్లకు బాగా తెలుసు**

**ఎక్కడా గెలవని రేవంత్‌రెడ్డి మణుగూరులో సవాళ్లు విసరడం విడ్డూరం : ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త**

పినపాక నియోజకవర్గంలోని ఓటర్లు అత్యంత చైతన్యవంతులని, రూ.5వేలతో వారి ఆత్మగౌరవాన్ని అమ్ముకోవడానికి సిద్ధంగా లేరని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు స్పష్టంచేశారు. ఆయన గురువారం స్థానిక మణుగూరు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రత్యర్థులైన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ అసంతృప్త నేతలు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పినపాక అభివృద్ధికి చిరునామాగా మార్చడంలో తనవంతుగా వందలకోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి ఎంతో అభివృద్ధి చేశానని, అభివృద్ధి ప్రదాతలను గెలిపించాలా? వద్దా? అన్నది ఇక్కడి ఓటర్లకు బాగా తెలుసునన్నారు. గతంలో పనిచేసినవారికి ఏమీ చేతకాకనే వారిని పక్కనబెట్టారని, ఓదార్పుల పేరుతో ఇంటికి రూ.2వేలు, రూ.3వేలు ఇస్తూ పరామర్శలకు దిగినంత మాత్రాన తమ ఓట్లను వాటికి అమ్ముకునే స్థితిలో ఓటర్లు లేరన్నారు. చార్జిషీటు పేరిట టీపీసీసీ తనపై విడుదల చేసిన ఆరోపణల అస్త్రంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 3వందల ఎకరాల భూమి తాను సంపాదించుకున్నానని కాంగ్రెస్‌పార్టీ చేసిన ఆరోపణలకు తాను విసిరిన సవాల్ స్వీకరించలేకపోవడం కాంగ్రెస్‌పార్టీ దుర్మార్గపు ఆలోచనలకు అద్దంపడుతుందన్నారు. ఈ నెల 20లోపు తనపై చేసిన ఆరోపణలు నిరూపించకుంటే మణుగూరు పట్టణంలోని అంబేద్గర్ కూడలివద్ద ముక్కు నేలకు రాయాలని కాంగ్రెస్‌పార్టీ నేతలకు సంధించిన ఛాలెంజ్‌ను స్వీకరించడంలో కానీ, నిరూపించడంలో కానీ ఆ నేతలు విఫలమయ్యారని రేగా పేర్కొన్నారు. ఆవాక్కులు చెవాక్కులు పేలి తనను కబ్జాకోరుగా చిత్రీకరించాలనుకున్న ప్రతిఒక్కరిపైనా అన్ని పోలీస్టేషన్లలో ఆధారాలతో కేసులు నమోదు చేస్తున్నామన్నారు. దీంతోపాటు మణుగూరులో రేవంత్‌రెడ్డి నిర్వహించిన సభకు హాజరైన ప్రతినేతతో పాటు రేవంత్‌రెడ్డిని కూడా ప్రతివాదిని చేస్తూ పరువునష్టం దావా కూడా వేయబోతున్నట్లు విప్ రేగా తెలిపారు. రాజకీయాలు సంస్కారవంతంగా ఉండాలని, ప్రసంగాలు యువతకు మార్గదర్శకంగా ఉండాలని తెలిపిన రేగా హద్దులు మీరి తనపై రాయలేని భాషలో రేవంత్‌రెడ్డి ప్రసంగం చేయడంపై మండిపడ్డారు. ఓటుకు నోటు కేసులో దొంగగా దొరికిన రేవంత్‌రెడ్డి తనను అమ్ముడుపోయానని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తాను పార్టీ మారలేదని రాజ్యాంగ బద్ధంగా టీఆర్ఎస్‌పార్టీలో విలీనమయ్యానన్నారు. ఏనాడూ తనకు పార్టీ అధ్యక్షులు కానీ, యువనేత కేటీఆర్ కానీ ప్రత్యేకించి కండువా కప్పిందిలేదని అది తెలుసుకొని తనపై ఆరోపణలు చేయాలన్నారు. అభివృద్ధి కోసం మాత్రమే టీఆర్ఎస్‌లో విలీనమైన తాను ఆ అభివృద్ధిని చేసి చూపించడంలో వందశాతం సఫలమయ్యానన్నారు. భారతదేశంలో ధనిక రాష్ట్రంగా తెలంగాణ ఏ స్థాయిలో గుర్తింపు సాధించుకుందో అదేస్థాయిలో ఈ రాష్ట్రంలో పినపాక నియోజకవర్గం ధనిక నియోజకర్గంగా బాసిల్లుతుందనడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదన్నారు. రూ.100కోట్ల తెల్లధనంతో తనను కొనాలని బీజేపీ విశ్వప్రయత్నం చేశారని, ఈ దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని ఈ విధంగా కూనీ చేయడాన్ని తట్టుకోలేకనే ఆపార్టీ నేతలను పోలీసులకు పట్టించామన్నారు. ఉన్ననాళ్లు పదవులు అనుభవించి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తున్న పొంగులేటి, పాయంలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధిచెబుతామన్నారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు, బీఆర్ఎస్‌పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రమాదేవి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కత్తి రాము, అక్కిరెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.